సాక్షి 24|7

అనంతపురం

శనివారం 6-1-2018



మీ రాక మాకెంతో సంతోషం

విశాఖపట్నం శ్రీ శారదా పీఠం పీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర స్వామీజీ నాలుగు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం అనంతపురం చేరుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆయనకు సాదర స్వాగతం పలికారు. సనాతన ధర్మ ప్రచార యాత్రలో భాగంగా ఆయన జిల్లాకు విచ్చేశారు. వివరాలు 6లో▸

కొత్త రాగం.. పాత పల్లవి!

• పింఛన్ల కోత

- వేలల్లో రద్దు చేసిన ప్రభుత్వం
- కొత్త పింఛన్ల పేరిట హడావుడి
- అయోమయంలో లబ్ధిదారులు
- ఆసరా తొలగిస్తే ఎలాగని నిరుపేదల మండిపాటు
- పునరుద్ధరించాలని వేడుకోలు

ప్రభుత్వ నైజం మరోసారి బయటపడింది. పింఛన్లు తొలగిస్తే తప్ప కొత్తగా ఇవ్వలేమనే విషయాన్ని రుజువు చేసింది. ఈ కోవలోనే జిల్లా కేంద్రంలో ఏకంగా 1,573 పింఛన్లకు పైగా నిలిపేసి.. కొత్తగా పింఛన్లు ఇస్తున్నట్లు ప్రకటించుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఒకరిని కొట్టి మరొకరికి పెట్టడం అంటే ఇదే కాబోలు.

అనంతపురంలోని మొత్తం పింఛన్లు	21,238
వృద్ధాప్య పింఛన్లు	11,385
వికలాంగుల పింఛన్లు	2,784
వితంతు పింఛన్లు	6,513
చేనేత పింఛన్లు	280
ఈ నెల నిలిపేసిన పింఛన్లు	1,500 పైనే



ఇతని పేరు వెంకటేశ్. రోడ్డుపై భిక్షమెత్తుకుంటూ జీవిస్తున్నాడు. గత కొన్నేళ్లుగా వృద్ధాప్య పింఛన్ రూ. వెయ్యి తీసుకుంటున్నాడు. ఆధార్‌లో తప్పులు ఉన్నాయని ఈ నెల పింఛన్‌ను ఆపేశారు. ప్రస్తుతం నగరపాలక సంస్థ చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నాడు.

అనంతపురం న్యూసిటీ:

జన్మభూమి–మా ఊరు పుణ్యమా అని కొందరు అభాగ్యుల జీవితాల్లో చీకటి అలుముకుంది. కొత్త పింఛన్లు, రేషన్‌కార్డులు ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్న ప్రభుత్వం పాత వాటిని రద్దు చేస్తోంది. ఒకటి కాదు.. రెండు కాదు.. జిల్లా కేంద్రంలో ఏకంగా 1500 పైనే పాత పింఛన్లను రద్దు చేయడం చూస్తే కొత్తగా ఏమి ఇచ్చినట్లనే ప్రశ్న తలెత్తుతోంది. జన్మ భూమి కార్యక్రమం పేరెత్తితేనే పింఛను లబ్ధిదారులు హడలిపోయే పరిస్థితి నెల కొంది. ఈ సంఖ్య ఇప్పటితో - మిగతా 2లో▸



పింఛన్ ఇవ్వాలని ఎస్‌ఈను వేడుకుంటున్న షేక్‌బీబీ



అనంత నివాళి

మాజీ ఎంపీ అనంత వెంకటరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని నాయకులు, అభిమానులు ఘన నివాళులర్పించారు. బుక్కరాయసముద్రం మండలం రోటరీపురంలో ఆయన సమాధి వద్ద నివాళులర్పించి జిల్లాకు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. 16లో▸



ఇంటి నుంచే సమానత్వం

స్త్రీ, పురుషుల మధ్య సమానత్వం ఇంటి నుంచే మొదలవ్వాలని కేంద్ర సాహిత్య యువ పురస్కార అవార్డు గ్రహీత, జాతీయ పతాకం రూపశిల్పి పింగళి వెంకయ్య మనవరాలు పింగళి చైతన్య అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన 'మారుతున్న కాలంలో ఆధునిక మహిళ' అనే అంశంపై ఆమె ప్రసంగించారు. వివరాలు 2లో▸

జగన్ హామీతో ఆర్టీసీ కార్మికుల సంబరం

తాము అధికారంలోకి వస్తే ఆర్టీసీని ప్రభుత్వంలోకి విలీనం చేస్తామంటూ శుక్రవారం చిత్తూరులో జరిగిన ప్రజా సంకల్ప యాత్రలో వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించడంతో ఆర్టీసీ కార్మికులు సంబరాల్లో మునిగిపోయారు. సుదీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న తమ జీవితాలకు ఓ వెలుగునిచ్చేల ప్రతిపక్ష నేత తీసుకున్న నిర్ణయాన్ని వారు స్వాగతిస్తున్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయి నేడో రేపో ప్రైవేట్ కబంద హస్తాల్లోకి ఆర్టీసీ వెళ్లనుందనే పెద్ద ఎత్తున ప్రచారం సాగుతున్న తరుణంలో జగన్ ప్రకటనతో ఆర్టీసీకి నూతన జీవం పోసినట్లైందని అంటున్నారు. ఆర్టీసీ బలోపేతం కావడమేకాక 70 వేల కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించనున్నట్లు వివరించారు. జగన్ భరోసాపై ఎవరేమంటున్నారో వారి మాటల్లోనే.. - అనంతపురం న్యూసిటీ

చంద్రబాబు మాట తప్పారు



ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తున్నట్లు 2014 ఆదోనిలో సీఎం చంద్రబాబు ప్రకటించి, మాట తప్పారు. మోసపూరిత హామీలతోనే ఆయన కాలం వెళ్లదీస్తున్నారు. జగన్ భరోసాతో ఆర్టీసీ కార్మిక కుటుంబాల్లో వెలుగులు నిండనున్నాయి. రవాణా వ్యవస్థ బలోపేతమవుతుంది. ఈ విషయంగా జగన్‌కు రుణపడి ఉంటాం.

– ఖాన్, ఈయూ రీజనల్ కార్యదర్శి

వైఎస్సార్ సీపీకు అండగా ఉంటాం



ప్రభుత్వంలోకి ఆర్టీసీని విలీనం చేయాలంటూ ఏళ్ల తరబడి సాగిస్తున్న పోరాటాలకు జగన్ చక్కటి పరిష్కారం చూపారు. కార్మికుల పక్షాన నిలిచిన జగన్‌కు అండగా ఉంటామని ఈ సందర్భంగా తెలుపుతున్నాం.

– కొండయ్య, ఈయూ రీజినల్ సహాయ కార్యదర్శి

ఆర్టీసీ రూపురేఖలు మారిపోతాయి



ఆర్టీసీని ప్రైవేటీకరణ చేస్తారని జోరుగా ప్రచారం సాగుతున్న తరుణంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ ఎంతో ఊరటనిస్తోంది. జగన్‌లోనే ఆర్టీసీ రూపు రేఖలు మారనున్నాయనేది స్పష్టంగా తెలిసి పోతోంది.

– అల్లాబకాష్, కార్మికుడు

సంపూర్ణ మద్దతు ఇస్తాం



జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. గతంలో ఆర్టీసీకు మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి జీవం పోశారు. ఆయన కుమారుడు ఆర్టీసీకు ఊపిరి పోసేలా భరోసానిచ్చారు. వైఎస్సార్ సీపీకు సంపూర్ణ మద్దతు ఇస్తాం.

– షరీఫ్, ఆర్టీసీ మైనార్టీ యూనియన్

కల సాకారమవుతోంది



ఆర్టీసీని ప్రభుత్వంలోకి విలీనం చేయాలన్న చిరకాల కలను వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సాకారం చేయనున్నారు. చాలా సంతోషంగా ఉంది. ఇచ్చిన మాట నిలబెట్టుకునే వ్యక్తి వైఎస్ జగన్. రాబోవు ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపునకు కృషి చేస్తాం.

– సుందర్రాజు, వైఎస్సార్ మజ్దూర్ యూనియన్

గాయపడిన ఎంటెక్ విద్యార్థి మృతి



మృతి చెందిన సుబ్రహ్మణ్యం

ముద్దనూరు: అనంతపురంలోని ఇంటెల్ కళాశాలలో ఎంటెక్ చదువుతున్న రాయపాటి సుబ్రహ్మణ్యం(24) గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. చికిత్స పొందుతూ శుక్రవారం ఆయన మృతి చెందాడు. అనంతపురానికి చెందిన సుబ్రహ్మణ్యం తన స్నేహితుడు సురేంద్రతో కలసి స్టడీ మెటీరియల్ కోసం గురువారం కడపకు చేరుకున్నారు. అదే రోజు రాత్రి ద్విచక్ర వాహనంపై అనంతపురానికి తిరుగు ప్రయాణమయ్యారు. మండలంలోని కోడిగాండ్లపల్లె సమీపానికి రాగానే గుర్తుతెలియని వాహనం ఢీకొని సుబ్రహ్మణ్యం తీవ్రంగా, సురేంద్రకు స్వల్ప గాయాలయ్యాయి.

పెన్షన్ సాధన కోసం ధర్నా : వెంకటనరసయ్య

అనంతపురం సప్తగిరి సర్కిల్: పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 9న అన్ని తాలూకా కేంద్రాల్లో తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని ఏపీ ఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు వెంకట నరసయ్య పిలుపునిచ్చారు. పెన్షన్ సాధనే లక్ష్యంగా కార్యాచరణ చేపట్టేందుకు శుక్రవారం సాయంత్రం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ బ్యాంకు షరతులకు తలొగ్గి కార్పొరేట్ సంస్థల కనుసన్నల్లో నడుస్తున్న పాలకులు... ఉద్యోగుల హక్కులను హరిస్తూ పెన్షన్ రద్దు చట్టాన్ని తీసుకురావడం విచారకరమన్నారు. పాత పెన్షన్ విధానం సాధనే లక్ష్యంగా ఈ నెల 9న అన్ని తాలూకా కేంద్రాల్లో చేపట్టిన ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఎస్టీయూ జిల్లా కౌన్సిల్ సమావేశం రేపు

అనంతపురం ఎడ్యుకేషన్: ఎస్టీయూ జిల్లా కౌన్సిల్ సమావేశం ఈ నెల 7న మధ్యాహ్నం 1 గంటకు హిందూపురంలోని ఎంజీఎం ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆ శాఖ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గోవిందు, రామన్న ఓ ప్రకటనలో తెలిపారు.

మూడు ఇన్‌చార్జి పోస్టుల్లో డీఎంహెచ్‌ఓ!



డీఎంహెచ్‌ఓ డాక్టర్ కేవీఎన్‌ఎస్ అనిల్‌కుమార్

అనంతపురం న్యూసిటీ: వైద్య ఆరోగ్య శాఖలో వింత ఇది. డీఎంహెచ్‌ఓ కేవీఎన్ఎస్ అనిల్‌కుమార్ ఏకంగా మూడు పోస్టులకు ఇన్‌చార్జిగా వ్యవహరిస్తుండటం విడ్డూరం కాక మరేమిటి. వైద్య విధాన పరిషత్ పరిధిలో వేతనం తీసుకుంటున్న డీఎంహెచ్‌ఓ.. ఎన్‌ఆర్‌హెచ్‌ఎం డీపీఎంఓ, కొనకొండ్ల మెడికల్ ఆఫీసర్, అడిషినల్ డీఎంహెచ్‌ఓ ఎయిడ్స్/లెప్రసీగా వ్యవహరిస్తుండటం విమర్శలకు తావిస్తోంది. వాస్తవంగా డీఎంహెచ్‌ఓ పోస్టులకు సివిల్ సర్జన్ అర్హత ఉండాలి. అలాంటిది డిప్యూటీ సివిల్ సర్జన్‌గా ఉన్న డాక్టర్ కేవీఎన్‌ఎస్ అనిల్‌కుమార్‌ను ప్రభుత్వం ఇటీవల ఎఫ్‌ఏసీ డీఎంహెచ్‌ఓగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయమై అప్పట్లో పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమయ్యాయి. జిల్లాలో సివిల్ సర్జన్లకు కొదవ లేకపోయినా.. డిప్యూటీ సివిల్ సర్జన్‌గా ఉన్న అనిల్‌కుమార్‌ను డీఎంహెచ్‌ఓగా నియమించడం ఇప్పటికీ చర్చనీయాంశమే. ఇదిలాఉంటే ఈయన మాత్రం ఇప్పటికీ కొనకొండ్ల సీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్‌గానే జీతం డ్రా చేస్తుండటం గమనార్హం. ఏరియా ఆస్పత్రులు, సీహెచ్‌సీలు డీసీహెచ్‌ఎస్ పరిధిలో ఉంటాయి. అలాంటిది ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం యావత్ డాక్టర్లను విస్మయానికి గురి చేస్తోంది. ఇదే విషయమై డీఎంహెచ్‌ఓను ఆరా తీయగా.. 'కొనకొండ్ల సీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్‌గానే వేతనం డ్రా చేస్తున్నానని.. డిప్యూటీ సివిల్ సర్జన్ కేడర్‌లోనే ప్రభుత్వం డీఎంహెచ్‌ఓగా ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించిందన్నారు. అది ఇన్‌చార్జి పోస్టు మాత్రమేనని.. అందులో మతలబు ఏమీ లేదని తెలిపారు.

సమానత్వం ఇంటి నుంచే మొదలవ్వాలి

కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత చైతన్య

అనంతపురం కల్చరల్: స్త్రీ, పురుషులు ఇద్దరూ సమానమని వేదికలపై చెబితే చాలదని.. ప్రతి ఇంట్లో ఆచరించి చూపాలని కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత పింగళి చైతన్య అన్నారు. స్థానిక లలిత కళా పరిషత్తులో విశ్వం విజ్ఞాన కేంద్రం, ఐద్వా సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి 'మారుతున్న కాలంలో ఆధునిక మహిళ' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య మనవరాలు పింగళి చైతన్య విశిష్ట అతిథిగా విచ్చేసి మాట్లాడారు. పురుషాధిక్య సమాజంలో స్త్రీలు మాత్రమే కష్టాలు భరించాల్సి వస్తోందన్నారు. అందువల్ల ఏ పనినైనా భార్యాభర్తలిద్దరూ సమానంగా పంచుకున్నప్పుడే సమసమాజం సాధ్యమవుతుందన్నారు. మరో ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ విమర్శకులు రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఆధునికత వేషధారణతో పాటు భావజాలంలోనూ ప్రతిబింబించాలన్నారు. కుటుంబంలో తీసుకునే ప్రతి నిర్ణయంలో భార్యాభర్తలిద్దరి భాగస్వామ్యం ఉండాలన్నారు. లింగ భేదం లేని సమసమాజ నిర్మాణంలో సాహితీవేత్తలు కీలకపాత్ర పోషించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రగతి, ఐద్వా సావిత్రమ్మ, ప్రజ్ఞాసురేష్, నాగేంద్ర, అశ్వర్థరెడ్డి, చంద్రాయుడు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న పింగళి చైతన్య

మహిళలకూ సమాన హక్కులున్నాయి

కళ్యాణదుర్గం: అన్ని రంగాల్లో మహిళలకు సమాన హక్కులు కల్పిస్తూ రాజ్యాంగంలో పొందుపరిచారని కేంద్ర సాహిత్య యువ పురస్కార అవార్డు గ్రహీత పింగళి చైతన్య తెలిపారు. ఈ విషయంపై సమాజంలో చైతన్య తీసుకురావాలని పిలుపునిచ్చారు. మానవహక్కులు– మహిళలు అనే అంశంపై స్థానిక ఎస్వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ శశికళ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సదస్సులో మానవ హక్కుల రాష్ట్ర కన్వీనర్ చంద్రశేఖర్‌తో కలిసి ఆమె మాట్లాడారు. మహిళలకు రాజ్యాంగం అన్ని హక్కులు కల్పించిందన్నారు. అయితే వారు కొన్నింటికే పరిమితమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు ఇలాంటి పనులే చేయాలి. పురుషులు మిగిలిన పనులు చేయాలి అనేది ఎక్కడా చట్టంలో లేదన్నారు. విద్యావంతులైనప్పుడే అన్నింటిలోనూ రాణించగలరన్నారు. శారీరకంగా, మానసికంగా మహిళలు హింసకు గురికాకూడదన్నారు. కార్యక్రమంలో లెక్చరర్లు షమాభారతి, అంకె శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్త రాగం.. పాత పల్లవి !

▶మొదటిపేజీ తరువాయి

ఆగిపోయే పరిస్థితి లేదని.. స్మార్ట్ పల్స్ సర్వే ఆధారంగా మరికొందరి పేర్లు తొలగించే అవకాశం లేకపోలేదని విశ్వసనీయంగా తెలిసింది. తప్పొప్పులు.. పరిశీలన పేరిట పింఛన్లను అర్ధాంతరంగం నిలిపేయడం గందరగోళానికి తావిస్తోంది. పింఛన్లను నిలిపేయాలని ఉన్నతాధికారుల నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నట్లు స్థానిక అధికారులు చెబుతున్నారు.

తనిఖీ లొల్లి

అధికారులు లబ్ధిదారుల వయసు, ఆధార్, రేషన్‌కార్డులను మరోసారి తనిఖీ చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే నాలుగైదుసార్లు లబ్ధిదారుల వివరాలను సేకరించారు. మరోసారి పింఛన్ల తనిఖీ పేరుతో లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జన్మభూమి–మా ఊరు కార్యక్రమంలో నియోజకవర్గానికి 2వేల పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు ప్రభుత్వం చెబుతుండగా.. లోలోపల ఇలాంటి కోతలు విధిస్తుండటం గమనార్హం.



- ఈ ఫొటోలోని వితంతు మహిళ పేరు రమీజాబీ. గత కొన్నేళ్లుగా వితంతు పింఛను వస్తోంది. వయసు 61 సంవత్సరాలు మాత్రమే ఉందంటూ పింఛన్‌ను ఆపేశారు. పునరుద్ధరించుకునే దారి తెలియక కన్నీటి పర్యంతమవుతోంది.

సుమారు 1500 పింఛన్లను ఆపమన్నాం



పింఛన్ లబ్ధిదారుల పేర్లలో తప్పులు ఉన్నాయి. వివిధ డివిజన్లకు సంబంధించి సుమారు 1500 పింఛన్లను ఆపమన్నాం. పింఛన్ తీసుకుంటున్న వారి ఆధార్, రేషన్ కార్డుకు పొంతన లేదు. పీడీఓలను నిశితంగా పరిశీలించాలని ఆదేశాలు జారీ చేశాం. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా చర్యలు తీసుకుంటాం.

– పీవీవీఎస్ మూర్తి, కమిషనర్, అనంతపురం నగరపాలక సంస్థ

రోగులకు పరీక్ష

పీజీ ఎంట్రన్స్ టెస్ట్ ఎఫెక్ట్..

- సెలవులో వంద మంది హౌస్‌సర్జన్లు
- మూడ్రోజుల పాటు రోగుల ఇక్కట్లు
- మిగతా సిబ్బందికి నో లీవ్స్

పీజీ ప్రవేశ పరీక్ష కోసం హౌస్ సర్జన్లు సెలవులో వెళ్లనున్నారు. నాలుగు రోజులపాటు వీరు విధులకు హాజరయ్యే అవకాశం లేదు. అసలే సిబ్బంది కొరత, అరకొర మౌలిక సదుపాయాలు, హౌస్ సర్జన్ల సెలవు నేపథ్యంలో రోగులు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఏర్పడింది.



సెలవులు ఇవ్వబోమని చెబుతున్న నర్సింగ్ సూపరింటెండెంట్ స్వర్ణలత

అనంతపురం న్యూసిటీ:

వైద్య పీజీ ప్రవేశ పరీక్ష ఈ నెల ఏడో తేదీన జరగనుంది. అమరావతి, హైదరాబాద్, వివాఖ, అస్సోం తదితర ప్రాంతాల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ పరీక్ష రాసేందుకు అనంతపురం నుంచి దాదాపు వందమంది హౌస్ సర్జన్లు వెళ్లనున్నారు. నాలుగు రోజులపాటు సెలవు పెట్టనున్నారు.

సిబ్బందిపై అదనపు భారం

సర్వజనాస్పత్రిలో రౌండ్ ద క్లాక్ పద్ధతిలో హౌస్‌సర్జన్లు సేవలందిస్తుంటారు. ఒక్క సర్జరీల్లో మినహా అన్ని సేవల్లోనూ వీరి పాత్ర ఎంతో కీలకం. రోగులకు ఫాలోఅప్ ట్రీట్‌మెంట్‌తో పాటు యాంటీబయాటిక్స్ ఇంజెక్షన్లు వేయడం, రక్తం తీసుకురావడం తదితర పనులు చేస్తారు. ఆస్పత్రిలో వంద మంది హౌస్‌సర్జన్లు విధులు నిర్వర్తిస్తున్నారు. ఆస్పత్రిలో రోజూ వెయ్యి మంది ఇన్‌పేషంట్లు, రెండు వేల మంది ఔట్‌పేషంట్లు సేవలు పొందుతుంటారు. ఈ నేపథ్యంలో హౌస్‌సర్జన్లు సెలవులో వెళితే సీనియర్ వైద్యులు, స్టాఫ్‌నర్సులపైనే అదనపు భారం పడనుంది. 200 మంది రోగులకు ఒక్క స్టాఫ్‌నర్సు ఉన్న పరిస్థితులను ఎదుర్కొంటున్న ఆస్పత్రి యాజమాన్యానికి హౌస్‌సర్జన్లు సెలవుపై వెళ్లడం మరింత ఇబ్బందులకు గురి చేసే అవకాశం లేకపోలేదు.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

హౌస్‌సర్జన్లు పరీక్షకు హాజరుకానున్న నేపథ్యంలో ఆస్పత్రి యాజమాన్యం ప్రత్నామ్నాయ ఏర్పాట్లపై దృష్టిపెట్టింది. ఈ నెల ఆరో తేదీ నుంచి ఎనిమిదో తేదీ వరకు హౌస్‌సర్జన్లు అందుబాటులో ఉండడం లేదని, వారు ఏ సెంటర్లలో పరీక్ష రాస్తున్నారో హాల్ టిక్కెట్లను పరిశీలించి సెలవు మంజూరు చేయాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగన్నాథ్ హెచ్‌ఓడీలను ఆదేశించారు. స్టాఫ్ నర్సులకు మూడ్రోజుల పాటు సెలవు మంజూరు చేయలేమని నర్సింగ్ సూపరింటెండెంట్ స్వర్ణలత శుక్రవారం స్పష్టం చేశారు.

రోగులకు ఇబ్బంది రానివ్వం

హౌస‌సర్జన్లు పీజీ ఎంట్రన్స్ పరీక్ష రాసేందుకు వివిధ ప్రాంతాలకు వెళ్తున్నారు. రోగులకు ఇబ్బందులు పడకుండా ఉన్న సిబ్బందిలో ఎవరికీ సెలవులు మంజూరు చేయవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశాం. పూర్తి బాధ్యత హెచ్‌ఓడీలే తీసుకోవాలి. ఇంజెక్షన్లు స్టాఫ్‌నర్సులు వేస్తారు. రోగులకు ఇబ్బంది రానివ్వం. **– డాక్టర్ జగన్నాథ్, సర్వజనాస్పత్రి సూపరింటెండెంట్**

దళిత బాలికపై అత్యాచారం కేసులో ముద్దాయికి యావజ్జీవం

అనంతపురం లీగల్/పుట్టపర్తి అర్బన్: దళిత బాలికపై అత్యాచారానికి పాల్పడిన కామాంధునికి యావజ్జీవ శిక్ష విధిస్తూ జిల్లా జడ్జి శశిధర్‌రెడ్డి తీర్పు వెలువరించారు. కేసు వివరాల్లోకి వెలితే... బుక్కపట్నం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన తొమ్మిదేళ్ల బాలిక పుట్టపర్తి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలో చదువుతూ హాస్టల్‌లో ఉండేది. 2015 సెప్టెంబర్ 14న మధ్యాహ్న సమయంలో తరగతి గది నుంచి బయటకు వచ్చిన బాలికను అటెండర్‌గా పనిచేస్తున్న పుట్టపర్తికి చెందిన కురుమల చిన్న ముత్యాలు అలియాస్ కుంటి ముత్యాలు బలవంతంగా బాత్రూమ్‌లోకి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. బాధితురాలు జరిగిన విషయాన్ని హాస్టల్ వార్డెన్‌కు, తల్లికి తెలియజేయడంతో పుట్టపర్తి ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. మరుసటి రోజు ఉదయం పుట్టపర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుని్న అరెస్ట్ చేశారు. ఈ కేసులో మొత్తం 12 మంది సాక్షులను కోర్టు విచారించింది. నిందితుడిపై నేరం రుజువుకావడంతో బాలలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం కింద యావజ్జీవ కారాగార శిక్ష, రూ. 50వేలు జరిమానా, ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద మరో రూ. 50వేలు జరిమానా, అత్యాచారానికి పాల్పడినందుకు రూ. 5 సంవత్సరాల జైలు శిక్ష, మరో రూ.1000 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి శశిధర్‌రెడ్డి తీర్పు వెలువరించారు. గడిచిన మూడురోజుల్లో ఈ తరహా కేసులో ముగ్గురు నిందితులకు యావజ్జీవ శిక్ష విధించడం గమనార్హం. ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బుడేన్‌సాబ్ వాధించారు.

ఫ్యాక్షన్ గ్రామాల్లో ఓఎస్డీ పర్యటన



అప్పేచర్లలో పోలీస్ పికెట్ సిబ్బందితో వివరాలు ఆరా తీస్తున్న ఓఎస్డీ

పెద్దవడుగూరు: ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (ఓఎస్డీ) ఐశ్వర్య రస్తోగి శుక్రవారం పెద్దవడుగూరు మండలంలోని ఫ్యాక్షన్ ప్రభావిత అప్పేచర్ల, ఎ.తిమ్మాపురం, క్రిష్టిపాడు గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యల గురించి స్థానిక పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ పికెట్ విధుల్లో ఉన్న సిబ్బందికి ఎదురవుతున్న ఇబ్బందుల గురించి ఆరా తీశారు. విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఓఎస్డీ వెంట ఎస్‌బీ సీఐ శివశంకర్‌నాయక్, పామిడి సీఐ నరేంద్రరెడ్డి, ఎస్ఐ రమణారెడ్డి ఉన్నారు.

మహిళ హత్య కేసులో నిందితుడు అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న ఇన్‌చార్జ్ డీఎస్పీ రామవర్మ

ధర్మవరం అర్బన్: మహిళ హత్య కేసులో నిందితుడిని అరెస్ట్ చేసినట్లు ధర్మవరం పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను శుక్రవారం రాత్రి ధర్మవరం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సీఐ హరినాథ్, ఎస్ఐలు జయానాయక్, హర్షతో కలిసి ఇన్‌చార్జ్ డీఎస్పీ రామవర్మ మీడియాకు వెల్లడించారు. నార్పలలోని చౌడమ్మ కట్ట వద్ద నివసిస్తున్న పెరవలి జ్యోతి భర్త రామకృష్ణ తొమ్మిది నెలల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. అనంతరం వ్యవసాయ పనులు చేసుకుంటూ జ్యోతి జీవించేది. కూలి పనులు చేసేందుకు వస్తున్న బుక్కరాయసముద్రం మండలం సంజీవపురం గ్రామానికి చెందిన చిల్లా నాగముని జ్యోతితో వివాహేతర సంబంధం ఏర్పరుచుకున్నాడు. కొద్ది రోజుల తర్వాత ఆమె తన చిన్న మామ కుమారుడితోనూ చనువుగా ఉంటోందన్న అనుమానంతో నాగముని ఆమెతో గొడవకు దిగేవాడు. చివరకు ఆమెను కడతేర్చాలని నిర్ణయించుకున్నాడు.

పథకం ప్రకారం హత్య..

డిసెంబర్ ఏడో తేదీన ధర్మవరం పట్టణంలోని తల్లిదండ్రుల వద్దకు వచ్చిన జ్యోతి తిరిగి నార్పలకు బస్సులో బయల్దేరింది. విషయం తెలుసుకున్న నాగముని ఆమెకు ఫోన్ చేసి బొందలవాడ గ్రామం వద్దనున్న సత్యసాయి వాటర్ ప్లాంట్ దగ్గర బస్సు దిగాలని చెప్పాడు. ఆ మేరకు అక్కడ దిగిన జ్యోతిని నాగముని తన ద్విచక్రవాహనంలో ఎక్కించుకుని బొందలవాడ – సంజీవపురం కెనాల్ రోడ్‌లోని గూనివంక బ్రిడ్జి వద్దకు తీసుకెళ్లాడు. అక్కడ మరోసారి తీవ్రస్థాయిలో ఘర్షణపడి, ఆమెను కొట్టి చీరకొంగుతోనే గొంతుకు బిగించి చంపేశాడు. అనంతరం జ్యోతి మృతదేహాన్ని గోనెసంచిలోకి వేసి, బండరాయిని కట్టి కాలువలోకి పడేసి వెళ్లిపోయాడు. నేరుగా ఇంటికి వెళ్లి ద్విచక్రవాహాన్ని పెట్టేసి పారిపోయాడు.

వీఆర్వో ఎదుట లొంగుబాటు..

జ్యోతి శవం గురువారం కాలువలో బయటపడింది. పోలీసులు ఇక తనను పట్టుకుంటారన్న భయంతో నాగముని నార్పల వీఆర్వో రవి వద్దకు వెళ్లి లొంగిపోయాడు. జ్యోతిని హత్య చేసినట్లు అంగీకరించాడు. అనంతరం నిందితుడిని వీఆర్వో పట్టణ సీఐ హరినాథ్‌కు అప్పగించారు. నిందితుడిని అరెస్టు చేసి, కోర్టులో హాజరు పరుస్తున్నామని ఇన్‌చార్జి డీఎస్పీ తెలిపారు.

వేర్వేరు కారణాలతో ఇద్దరు ఆత్మహత్య

అనంతపురం టౌన్: జీవితంపై విరక్తితో ఇద్దరు వేర్వేరు సమయాల్లో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. రుద్రంపేట పంచాయతీ విశ్వశాంతినగర్‌కు చెందిన మహబూబ్‌బాషా (50) మద్యానికి బానిస కావడంతో కుటుంబ సభ్యులు ఇంటి నుంచి గెంటేశారు. దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న అతనుజీవితంపై విరక్తి చెంది శుక్రవారం అనంతపురం రైల్వే స్టేషన్ సమీపాన రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు.

భర్త హింసలు భరించలేక: నగరంలోని మహాత్మగాంధీ కాలనీకి చెందిన ఎం.వరలక్ష్మి(26)కి నాలుగేళ్ల కిందట నాగార్జునతో వివాహమైంది. పుట్టుకతో చెవుడు ఉండడంతో భర్త ప్రతి రోజూ తాగి వచ్చి హింసించేవాడు. ఇటీవలే ఆమెను భర్త వదిలేసి వెళ్లాడు. దీంతో జీవితంపై విరక్తి చెందిన వరలక్ష్మి శుక్రవారం ఎర్రనేల కొట్టాల సమీపంలో రైలుకింద పడి ఆత్మహత్య చేసుకుంది. రైల్వే పోలీసులు రాజశేఖర్, శ్రీనివాసులు కేసు నమోదు చేశారు.

భవిష్యం

మేషం: ముఖ్య నిర్ణయాలలో మార్పులు వచ్చే అవకాశం ఉంది. అనుకోని ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దైవ దర్శనాలు చేసుకుంటారు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.

వృషభం: పనుల్లో స్వల్ప అవరోధాలు. ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఆరోగ్య భంగం. రుణాలు చేయాల్సి వస్తుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశ.



మిథునం: బాకీలు వసూలు అవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. పరిచయాలు పెరుగుతాయి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు హోదాలు.

కర్కాటకం: కుటుంబ సమస్యలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

సింహం: అప్రయత్న కార్యసిద్ధి. పోటీపరీక్షల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితులు.

కన్య: కొత్త రుణాలు చేస్తారు. దూర ప్రయాణాలు చేసే అవకాశం ఉంది. ఆరోగ్య భంగం. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

తుల: ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సంఘంలో గౌరవం. కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. వృత్తి, వ్యాపారాలు సజావుగా కొనసాగుతాయి.

వృశ్చికం: నూతన ఉద్యోగ యోగం. ముఖ్య నిర్ణయాలు. మీ ఆశయాలు నెరవేరతాయి. స్థిరాస్తి లాభం. వ్యాపారులకు ఊహించని లాభాలు. ఉద్యోగులకు ప్రమోషన్లు.

ధనుస్సు: శ్రమకు ఫలితం కనిపించదు. ఉద్యోగ యత్నాలు నిరాశ కలిగిస్తాయి. ముఖ్యమైన పనులు ముందుకు సాగవు. వ్యాపార, ఉద్యోగాలు నిరుత్సాహపరుస్తాయి.

మకరం: బంధువుల నుంచి సమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. ప్రయాణాలు వాయిదా వేస్తారు. వ్యాపారాలలో గందరగోళం. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

కుంభం: కొత్త మిత్రులు పరిచయం అవుతారు. శుభవార్తలు అందుతాయి. వ్యవహారాలలో అనుకూలత. సంఘంలో గౌరవం పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు అధిగమిస్తారు.

మీనం: విద్యార్థులు శుభవార్తలు అందుకునే అవకాశం ఉంది. వ్యవహార విజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. దైవ దర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

– సింహంభట్ల సుబ్బారావు

రైతన్నకు కరెంట్ కష్టాలు



ఈ చిత్రంలో కనిపిస్తున్న రైతు పేరు శంకరయ్య. కూడేరు మండల కేంద్రానికి చెందిన ఈయన విద్యుత్ కనెక్షన్ కోసం మూడేళ్ల కిత్రం దరఖాస్తు చేసుకున్నారు. ఆ రోజు నుంచి ఈ రోజు వరకు అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నా వారు పట్టించుకోవడం లేదు. 'బోరు బావిలో పుష్కలంగా నీరున్నా.. ప్రయోజనం లేకుండా పోతోంది' అని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ఈ రైతు పేరు చెన్నార్రెడ్డి. 2016 జూన్ నెలలో వ్యవసాయ కనెక్షన్ కోసం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారు. కొటేషన్ వేసి ఇవ్వాలని బతిమాలుకుంటున్నా విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదు. ఎప్పుడు కార్యాలయానికి వెళ్లినా 'మళ్లీ రండి' అంటూ సలహాలు ఇస్తున్నారని ఆయన వాపోతున్నారు.

- విద్యుత్ కనెక్షన్ల కోసం 38 వేల మంది ఎదురుచూపు
- కొత్త కనెక్షన్లు మంజూరైతేనే ఇస్తామంటున్న అధికారులు

అనంతపురం టౌన్:

వరుస కరువుతో తీవ్ర నష్టాల పాలైన జిల్లా రైతులు పదుల ఎకరాల్లో వ్యవసాయ భూములున్నా వాటిని బీళ్లుగా వదిలేసి ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఈ ఏడాది వర్షాలు బాగా కురిసి బోరుబావుల్లో భూగర్భజలాలు పెరగడంతో వారిలో ఆశలు చిగురించాయి. సాగువైపు మొగ్గు చూపుతున్నారు. వ్యవసాయ కనెక్షన్ల కోసం జిల్లా వ్యాప్తంగా 38వేల మందికి పైగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని విద్యుత్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. అయితే దశలవారీగా మంజూరు చేస్తామని అధికారులు తెగేసి చెప్తుండటంతో వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 11వేల మంది రైతులు ఇప్పటికే డీడీలు కూడా తీసి విద్యుత్ కనెక్షన్ కోసం ఎదురుచూస్తున్నారు.



జిల్లా కోటా పూర్తయింది

ప్రభుత్వం జిల్లాకు ఈ ఏడాది రూ.8,500 వ్యవసాయ కనెక్షన్లు మంజూరు చేసింది. ఆ కోటా పూర్తి కావడంతో కొత్త కనెక్షన్లు ఇవ్వలేక పోతున్నాం. మరిన్ని కనెక్షన్లు కావాలని ప్రభుత్వానికి నివేదిక పంపాం. అవి మంజూరు కాగానే దరఖాస్తు చేసుకున్న రైతులకు ఇస్తాం.

– వరకుమార్, విద్యుత్‌శాఖ ఎస్ఈ అనంతపురం

తిరుమల సమాచారం



తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 15 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు– ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

నేటి నుంచి లేపాక్షి హస్తకళా ప్రదర్శన

అనంతపురం కల్చరల్: అఖిల భారత హస్తకళా వస్తువులు, కళాత్మక వస్తు ప్రదర్శన శనివారం నుంచి ప్రారంభం కానుంది. లేపాక్షి ఎంపోరియం మేనేజర్ సుధీంద్రకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో ఆ వివరాలు తెలియజేశారు. ఈనెల 6 నుంచి 17వ తేదీ వరకు స్థానిక లలిత కళాపరిషత్తులో ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు. దేశవ్యాప్తంగా దాదాపు అన్ని రాష్ట్రాల కళాకారులు పాల్గొని తమ ఉత్పత్తులను, వస్తువులను విక్రయిస్తారు. సెలవు దినాల్లోనూ ప్రదర్శన ఉంటుంది. మన రాష్ట్రంలోని నిర్మల్ పెయింటింగ్స్, కొండపల్లి బొమ్మలు, లక్కబొమ్మలు, కలంకారీ, లేస్ అల్లికలు, బంజారా ఎంబ్రాయిడరీ ఉత్పత్తులు, మంచి ముత్యాల్లాంటివి ఈ ప్రదర్శనలో ఉంటాయని, కళాభిమానులు సంప్రదాయ హస్తకళలను ఆదరించాలని సుదీంద్రకుమార్ కోరారు.

మాజీ సైనికుల ఆధ్వర్యంలో 7న ముగ్గుల పోటీ

అనంతపురం సెంట్రల్: సంక్రాంతి పండుగను పుస్కరించుకుని భారతీయ సంస్కృతీ సాంప్రదాయాలను చాటిచెప్పడానికి ఈనెల 7న ఉదయం 9 గంటలకు హెచ్చెల్సీ కాలనీలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడు కెప్టెన్ షేకన్న, హెచ్చెల్సీ కాలనీ రెసిడెన్షియల్ అసోసియేషన్ అధ్యక్షుడు వీకే.రంగారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ.6వేల విలువైన గ్రైండర్, రెండవ బహుమతి రూ.4 వేల విలువైన మిక్సీ, మూడో బహుమతిగా రూ.2,500 విలువైన కుక్కర్ అందజేస్తామన్నారు. పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామన్నారు. కాలనీ మహిళలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

అనంతపురం అంటే జిల్లా మొత్తం

బ్యాక్‌లాగ్ పోస్టుల్లో స్థానికతపై డీఆర్వో

అనంతపురం అర్బన్: జిల్లాలో ఏ ప్రాంతంలో నివాసముంటున్న ఎస్సీ, ఎస్టీలైనా బ్యాక్‌ల్యాగ్ పోస్టులకు నిర్దేశించిన గడువులోపు దరఖాస్తు చేసుకోవచ్చని డీఆర్ఓ ఎస్.రఘునాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం భర్తీ చేస్తున్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు అనంతపురం స్థానికత అని తాము పేర్కొన్నామన్నారు. అంటే నగర పరిధిలో నివసించేవారై ఉండాలా అని కొందరు అభ్యర్థులు అడుగుతున్నారని తెలిపారు. అనంతపురం స్థానికత అంటే నగరం ఒక్కటే కాదని, జిల్లాలోని అన్ని ప్రాంతాలూ వస్తాయని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు దీనిని గమనించాలని సూచించారు.

కసాపురం ఆలయ సమాచారం



గుంతకల్లు రూరల్: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామివారికి శనివారం నిర్వహించే పూజల వివరాలు.

- వేకువజామున 4.15 గంటలకు స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం.
- 5.30 గంటలకు అలంకరణ నిజరూప దర్శనం.
- ఉదయం 6.30 గంటలకుప్రత్యేక పుష్పాలంకరణ, నిత్య పూజలతో భక్తులకు దర్శనం.
- ఉదయం 11.30 గంటలకు మహా నివేదన.
- మధ్యాహ్నం 12.30 గంటలకు మహా మంగళహారతి, పూజల నసాగింపు.
- రాత్రి 8.30 గంటలకు రామలక్ష్మణసహిత ఆంజనేయస్వామివార్ల ప్రాకారోత్సవం.
- రాత్రి 9 గంటలకు మహా మంగళహారతితో ఆలయం మూసివేత.

వాతావరణం

రానున్న 24 గంటల్లో పంజాబ్ నుంచి పశ్చిమబెంగాల్ మధ్య ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుని ఉంటుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు వర్షం కురుస్తుంది. కేరళలో చెదురుమదురు వాన పడే అవకాశం ఉంది. రాజస్తాన్, మధ్యప్రదేశ్‌లలో చల్లని ఈదురు గాలు వీసే అవకాశం ఉంది.

అనంతపురం వాతావరణం

గరిష్టం కనిష్టం

30.7°/16.2°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	18.1	07.2
కోల్‌కతా	22.3	11.1
బెంగళూరు	27.2	15.5
ముంబై	29.6	16.8
చెన్నై	29.5	20.5

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
ఒంగోలు	31.3/20.1	తిరుపతి	29.9/14.2
కర్నూలు	31.2/18.1	విజయవాడ	29.7/17.0
మహబూబ్‌నగర్	31.2/16.6	ఏలూరు	29.6/19.0
కడప	31.1/15.5	రాజమండ్రి	29.6/19.0
ఖమ్మం	31.0/10.4	తాడేపల్లిగూడెం	29.6/19.0
ఆదిలాబాద్	31.0/06.0	నల్లగొండ	29.6/15.2
అనంతపురం	30.7/16.2	కరీంనగర్	29.6/10.7
నెల్లూరు	30.6/20.8	హైదరాబాద్	29.4/13.3
నిజామాబాద్	30.5/15.5	రంగారెడ్డి	29.4/13.3
మెదక్	30.5/11.0	కాకినాడ	29.0/18.4
వరంగల్	30.2/14.0	విశాఖపట్నం	28.2/19.2
గుంటూరు	30.0/16.2	శ్రీకాకుళం	27.7/15.5
చిత్తూరు	29.9/14.2	విజయనగరం	27.7/15.5

బుల్లితెర


www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.00 న్యూస్ ఫీచర్
ఉ.08.30 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.30 న్యూస్ ఫీచర్
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.12.00 మూవీ మ్యాటర్స్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.00 రీజనల్ న్యూస్
రా.08.00 సాక్షి న్యూస్
రా.08.30 బతుకు చిత్రం
రా.09.00 న్యూస్ 360
రా.09.30 జ్యాక్ బాక్స్
రా.10.30 మూవీ మ్యాటర్స్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సిరి సిరి మువ్వ
ఉ.09.30 సీతాకోకచిలుక
మ.12.00 రణధీర
సా.06.00 పెళ్లాంతో పనేంటి
రా.09.00 అదృష్టం




మూవీస్ నౌ
ఉ.10.20 శాన్ ఆండ్రియాస్
మ.12.35 క్యాసినో రాయల్
మ.03.30 ద యాక్సిడెంటల్ స్పై
సా.05.15 ఎపిక్ మూవీ
రా.09.00 జర్నీ 2



హెచ్‌బీవో
ఉ.07.28 ఆల్మోస్ట్ హీరోస్
ఉ.10.41 కొల్లాటరల్ బ్యూటీ
మ.12.27 ద డార్క్ నైట్ రైజెస్
సా.05.16 పుస్ ఇన్ బూట్స్
రా.09.00 ద కంజ్యూరింగ్



స్టార్ మూవీస్
ఉ.06.08 హోటల్ ట్రాన్సిల్వేనియా
ఉ.07.55 బేబీస్ డే ఔట్
మ.01.52 డాక్టర్ స్ట్రేంజ్
సా.04.11 చైనీస్ జోడియాక్
రా.09.00 థోర్ 2: ద డార్క్ వరల్డ్



మా మూవీస్
ఉ.09.30 దడ
మ.12.00 సాహసం
మ.03.00 రక్షణ
సా.06.00 మన్మథుడు
రా.09.00 ఉకొడతారా ఉలిక్కిపడతారా



జీ సినిమా
ఉ.04.45 బాంబే టు బ్యాంకాక్
ఉ.08.14 శివలింగ
ఉ.11.08 తారే జమీన్ పర్
మ.02.28 బాఘీ
రా.11.44 ఖేల్ పవర్ కా



రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు :
అనంతపురం న్యూసిటీ- బాలకృష్ణారావు : 9885656873
అనంతపురం అర్బన్- విజయభాస్కర్ : 9010312451
అనంతపురం సిటీ - మంజునాథ్ : 9441888612
అనంతపురం సెంట్రల్- రమణారెడ్డి : 8885845631
అనంతపురం ఎడ్యుకేషన్- నరేష్ : 9010756716
అనంతపురం అగ్రికల్చర్- రామలింగారెడ్డి : 9010310799
అనంతపురం కల్చరల్- మురళీకృష్ణ : 9010748990
అనంతపురం రూరల్- సంగప్ప : 9703878799

మంత్రి నారాయణను బర్తరఫ్ చేయాలి

- నారాయణ పాఠశాల విద్యార్థి ఆత్మహత్యపై విద్యార్థి సంఘాల ఆగ్రహం
- నిరసనలతో హోరెత్తించిన విద్యార్థులు



ధర్నా చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

అనంతపురం ఎడ్యుకేషన్: చదువు పేరుతో విద్యార్థులను తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేస్తూ వారి ఆత్మహత్యలకు కారణమవుతున్న నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేసి, మంత్రివర్గం నుంచి నారాయణను బర్తరఫ్ చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. నగరంలోని కోవూరునగర్ నారాయణ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థి జ్ఞానసాగర్ గురువారం ఆత్మహత్యకు పాల్పడిన ఘటనను నిరసిస్తూ శుక్రవారం వివిధ విద్యార్థి సంఘాలు తీవ్రస్థాయిలో ఆందోళనలు చేశాయి. ఆ పాఠశాల ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నారాయణ కళాశాలల్లో ఏటా విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్రంలో నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థలు నడుపుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ఆందోళనకారులను బలవంతంగా అరెస్ట్ చేసి నాల్గో పట్టణ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై వారిని విడుదల చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధు, జాన్సన్‌బాబు, మనోహర్, తులసీరామ్, విష్ణువర్ధన్, కుల్లాయిస్వామి, రమణ, నరసింహులు, వినోద్, నరేష్, సమీర్, మోహన్ పాల్గొన్నారు.



నిరసన తెలియజేస్తున్న ఏబీవీపీ నాయకులు

ప్రత్యేక కమిటీతో విచారణ జరిపించాలి

ట్రైబల్ స్టూడెంట్స్ ఫెడరేషన్(టీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో స్థానిక టవర్‌క్లాక్ వద్ద నారాయణ విద్యాసంస్థల దిష్టిబొమ్మను దహనం చేశారు. రాష్ట్రంలో విద్యార్థుల ఆత్మహత్యలపై ప్రత్యేక కమిటీని నియమించి విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. టీఎస్ఎఫ్ నాయకులు రవీంద్రనాయక్, లోకేష్‌నాయక్, ఆర్‌వీఎస్ సీమకృష్ణ, శివకుమార్, ఎంబీసీ సుబ్బరాయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణ విద్యాసంస్థలు ఆత్మహత్యలకు నిలయాలు

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో స్థానిక సప్తగిరి సర్కిల్‌లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఏబీవీపీ విభాగ్ సంఘటనా కార్యదర్శి విష్ణువర్ధన్ మాట్లాడుతూ ర్యాంకులపై మోజుపడి కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థులను తీవ్ర మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ విభాగ్ కన్వీనర్ పులిరాజు, బాలరాజు, కిరణ్, వెంకటేష్, హుసేన్, భాస్కర్ పాల్గొన్నారు.

వియ్యంకుల తీరుతో విద్యా వ్యవస్థ నాశనం

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సమాఖ్య నాయకులు డీఈఓ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకే నరేష్ మాట్లాడుతూ మంత్రులు నారాయణ, గంటా శ్రీనివాసరావు వియ్యంకులు కావడంతో రాష్ట్రంలో విద్యావ్యవస్థ నాశనమవుతుందని మండిపడ్డారు. సమాఖ్య నాయకులు సురేష్, హరి, సిద్ధు, పవన్, బయన్న, సురేంద్ర, చంద్ర, పోతులయ్య, శ్రీనివాసులు, రాజు, దామోదర్, ప్రసాద్, మురళీ పాల్గొన్నారు.

జాబ్‌మేళాకు స్పందన

అనంతపురం టౌన్: డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో టీటీడీసీలో శుక్రవారం నవత ట్రాన్స్‌పోర్టు కంపెనీ(బెంగళూరు)నిర్వహించిన ఇంటర్వ్యూలకు అనూహ్య స్పందన లభించింది. జిల్లావ్యాప్తంగా హాజరైన 140 మంది అభ్యర్థులకు ఇంటర్వ్యూలను నిర్వహించి ప్రతిభ కనబరచిన 100 మంది అభ్యర్థులను ఉద్యోగాలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ అధికారి మునేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న భగత్‌సింగ్ ఆటో డ్రైవర్ల సంఘం నాయకులు, ఆటోడ్రైవర్లు

అనంతపురం అర్బన్: మోటార్ వాహన చట్టం సవరణ బిల్లును ప్రభుత్వం తక్షణం ఉపసంహరించుకోవాలని సీఐటీయూ అనుబంధ భగత్ సింగ్ ఆటో యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం కలెక్టరేట్ ఎదుట సంఘం నాయకులు, ఆటోడ్రైవర్లు ధర్నా చేపట్టారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈటె నాగరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో ప్రవేశపెట్టిన మోటర్ వాహన చట్ట సవరణ బిల్లును తాము తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల వాహనాలపైన ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ట్యాక్స్, చలనాలు, లైసెన్స్ ఫీజులు భారీగా పెంచిందన్నారు. అనంతరం డీఆర్ఓ ఎస్.రఘునాథ్‌ని ఆయన చాంబర్‌లో ఆ సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బాబా ఫక్రుద్దీన్, ఇర్ఫాన్, శ్రీనివాసులు, శివ, రా మలింగారెడ్డి, శేఖర్, లోక, జేఎన్‌టీయూ శీనా, ఠాగూర్ పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణ నూతన నగర కమిటీ ప్రమాణ స్వీకారం

అనంతపురం టౌన్: నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం నూతన కమిటీ సభ్యులచే శుక్రవారం ఎన్‌జీఓ హోంలో జిల్లా అధ్యక్షుడు యల్లనూరు ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా నాయీ బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నూతన కమిటీ సభ్యులు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం నగర కమిటీ సభ్యులు ఆంజనేయులు, అధ్యక్ష, కార్యదర్శి చిరంజీవి, శ్రీహర్ష, ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం, బాలాజీ, రాము పాల్గొన్నారు.

కఠిన చట్టాలతోనే మహిళలకు రక్షణ

- ఆర్ఆర్ఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గంటా సరస్వతి

అనంతపురం రూరల్: ప్రభుత్వాలు కఠిన నిర్ణయాలు తీసుకున్నప్పుడే మహిళలకు రక్షణ ఉంటుందని, ఆ దిశగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని రాయలసీమ రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షురాలు సరస్వతి పేర్కొన్నారు. శుక్రవారం ఆ సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో నిత్యం ఏదో ఒక ప్రాంతంలో మహిళలపై దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆరోపించారు. ఇటీవల గజల్ శ్రీనివాస్ అతని వద్ద పనిచేసే మహిళలపై లైంగిక దాడి చేయడం దారుణమన్నారు. అనంతరం ఆర్ఆర్ఎస్ పార్టీలోకి చేరిన కొండమ్మ, చందు, వికాస్‌లకు పార్టీ పదవులను అప్పచెప్పుతూ వారికి నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సమితి కోశాధికారి శ్రీవర్ధిని, జిల్లా యువజన కార్యదర్శి శశాంక్, శీతల్, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

వృక్ష వర్గీకరణ-పరిరక్షణపై వర్క్‌షాపు



మాట్లాడుతున్న ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ రంగస్వామి

అనంతపురం ఎడ్యుకేషన్: స్థానిక ఆర్ట్స్ కళాశాల వృక్షశాస్త్ర విభాగంలో 'వృక్ష వర్గీకరణ శాస్త్రం- పరిరక్షణ' అనే అంశంపై రెండు రోజుల పాటు జరిగే లెక్చర్ వర్క్‌షాపు శుక్రవారం ప్రారంభమైంది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.రంగస్వామి అధ్యక్షత వహించగా సైన్స్ అకాడమి శాస్త్రవేత్తలు డాక్టర్ ఆర్ఆర్ రావు, డాక్టర్ శివప్ప, డాక్టర్ సంజప్ప, ఎస్కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ పుల్లయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వృక్ష వర్గీకరణ శాస్త్ర ప్రాముఖ్యం, దేశ వృక్ష వైవిధ్యం ప్రాముఖ్యత, ప్రపంచ వ్యాప్త మొక్కల విస్తరణ, వాటి వైవిధ్యం, విలువలు, అరుదైన, కనుమరుగయ్యే వృక్ష జాతుల గురించి తెలియజేశారు. అధ్యాపకులు వి.లీలావతి, వర్క్‌షాపు కోఆర్డినేటర్ డాక్టర్ పి.అమృతలక్ష్మీ, డాక్టర్ ఎన్.వీరాకుమారి, ఆర్.జాన్‌మారిన్, డాక్టర్ ఇ.శ్రీదేవి, డాక్టర్ సౌగంధిక, మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

దూకుడుకు కళ్లెం!



జిల్లా మార్కెటింగ్‌శాఖ ఏడీ కార్యాలయం

- లక్ష్య సాధనలో మార్కెటింగ్ శాఖ విఫలం
- ఉదాసీనంగా వ్యవహరిస్తున్న మార్కెటింగ్ శాఖ అధికారులు

అనంతపురం అగ్రికల్చర్:

మార్కెటింగ్ ఫీజు వసూళ్లలో గుంతకల్లు 110 శాతం లక్ష్యసాధనతో ముందుకు దూసుకుపోతుండగా రాయదుర్గం మార్కెట్‌యార్డు కేవలం 37 శాతం వసూళ్లతో పూర్తిగా వెనుకబడిపోయింది. ఉరవకొండ, పెనుకొండ, అనంతపురం యార్డుల పరిస్థితి ఆశాజనకంగా ఉన్నా మిగిలిన యార్డుల్లో వసూళ్ల పరిస్థితి నిరాశాజనకంగా కొనసాగుతోంది. మొత్తమ్మీద 2017–18 ఆర్థిక సంవత్సరంలో రూ.14.61 కోట్లు ఆదాయం లక్ష్యంగా పెట్టుకోగా తొమ్మిది నెలలు ముగిసిన తర్వాత 56 శాతం లక్ష్య సాధనతో రూ.8.24 కోట్లు వసూలైంది. జిల్లాలో 13 ప్రధాన మార్కెట్‌యార్డులు, వాటి పరిధిలో ఎనిమిది సబ్‌యార్డులు, 27 వ్యవసాయ చెక్‌పోస్టులు ఉన్నాయి. పశువులు, గొర్రెలు, మేకల సంతలతో పాటు వరి, వేరుశనగ, కంది, పత్తి లాంటి వ్యవసాయ, చీనీ, చింతపండు, ఎండుమిర్చి, కర్బూజా, కళింగర, టమాటా లాంటి ఉద్యాన ఉత్పత్తుల లావాదేవీలను బట్టి ఫీజులు వసూలు చేయాల్సివుంది. గతేడాది రూ.17 కోట్లు లక్ష్యంగా పెట్టుకోగా తీవ్ర కరువు పరిస్థితుల నడుమ చివరకు రూ.10 కోట్లు మాత్రమే వసూలైంది. దీంతో ఈ ఏడాది లక్ష్యాలను రూ.14.61 కోట్లకు కుదించుకున్నారు.

రాయదుర్గం వెనుకంజ

మొదటి నుంచి రాయదుర్గం మార్కెట్ యార్డులో వసూళ్లు బాగా పడిపోయాయి. ఈ ఏడాది రూ.1.17 కోట్లు లక్ష్యం కాగా డిసెంబర్‌తో తొమ్మిది నెలలు ముగిసిన తర్వాత కేవలం 37.56 శాతంతో రూ.43.94 కోట్లు వసూలైంది. అదే గుంతకల్లు యార్డు లక్ష్యం రూ.56 లక్షలు కాగా 110 శాతం వసూళ్లతో ఇప్పటికే రూ.61.24 కోట్లు వసూలు నమోదు కావడం విశేషం. ఇంకా మూడు నెలల కాలం ఉండటంతో వసూళ్లు మరింత పెరిగే అవకాశాలున్నాయి. ఉరవకొండ 77.43 శాతం, పెనుకొండ 71.02 శాతం, అనంతపురం 67.05 శాతం లక్ష్యసాధనతో ముందంజలో ఉన్నాయి. వెనుకబడిన వాటిలో రాయదుర్గం తర్వాత తనకల్లు 39.88 శాతం, కళ్యాణదుర్గం 40.09 శాతం, తాడిపత్రి 44.50 శాతం, మడకశిర 46.77 శాతం, కదిరి 47.07 శాతం, ధర్మవరం 49.22 శాతం, గుత్తి 51.29 శాతం, హిందూపురం 56.95 శాతం మేర లక్ష్యం సాధించాయి.

2017-18లో సాధించిన వసూళ్లు

మార్కెట్‌యార్డు	లక్ష్యం (రూ.)	వసూలైంది (రూ.)
అనంతపురం	03.29 కోట్లు	02.20 కోట్లు
హిందూపురం	02.42 కోట్లు	01.37 కోట్లు
తాడిపత్రి	02.16 కోట్లు	96.31 లక్షలు
రాయదుర్గం	01.17 కోట్లు	43.94 లక్షలు
ధర్మవరం	60.00 లక్షలు	29.53 లక్షలు
గుత్తి	58.00 లక్షలు	29.70 లక్షలు
గుంతకల్లు	56.00 లక్షలు	61.24 లక్షలు
కదిరి	74.00 లక్షలు	34.83 లక్షలు
కళ్యాణదుర్గం	90.00 లక్షలు	36.08 లక్షలు
మడకశిర	35.00 లక్షలు	16.37 లక్షలు
పెనుకొండ	43.00 లక్షలు	30.54 లక్షలు
తనకల్లు	58.00 లక్షలు	23.13 లక్షలు
ఉరవకొండ	83.00 లక్షలు	64.27 లక్షలు

ఆదాయానికి గండి

మార్కెట్ యార్డులు, చెక్‌పోస్టుల్లో ఉద్యోగులు, సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కారణంగా ఆదాయానికి భారీగా గండిపడుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సెక్రటరీలు మొదలుకుని కిందిస్థాయి వరకు కొందరు చేతివాటం ప్రదర్శిస్తుండటం, రికార్డులు తారు మారు చేస్తుండటంతో వసూళ్ల శాతం తగ్గిపోతున్నట్లు తెలుస్తోంది. పలువురిపై ఫిర్యాదులు వస్తున్నా చర్యలు తీసుకోవడంలో ఆ శాఖ ఆర్జేడీ, ఏడీలు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సమన్వయం, పర్యవేక్షణ, ఆకస్మిక తనిఖీలు, లోతైన సమీక్షలు, క్రమశిక్షణా చర్యలు లాంటి వాటిపై దృష్టి పెట్టకపోవడంతో ఆదాయం గణనీయంగా తగ్గిపోతున్నట్లు విశ్లేషిస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే మిగతా మూడు నెలల కాలంలో రూ.6.37 కోట్లు వసూలు కావడం కష్టమని చెబుతున్నారు.

‘అనంత’లో శారదా పీఠాధిపతి



పీఠాధిపతితో బ్రాహ్మణ సంఘం నాయకులు

అనంతపురం కల్చరల్: శంకరాచార్య పరంపరలోని శ్రీ శారదాపీఠం విశాఖపట్నం పీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర స్వామీజీ నాలుగు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం అనంతకు విచ్చేశారు. బెంగళూరు మీదుగా నగరానికి చేరుకున్న స్వామీజీకి రాష్ట్ర బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు జ్వాలాపురం శ్రీకాంత్ నేతృత్వంలో వేదపండితులు స్వాగతం పలికారు. రామనగర్‌లోని బ్రాహ్మణ సంఘం కార్యాలయంలో సాయంత్రం భక్తులకు ఆశీస్సులందించారు. అనంతరం జరిగిన విలేకర్ల సమావేశంలో జ్వాలాపురం శ్రీకాంత్ మాట్లాడుతూ.. స్వామీజీ పర్యటనా విశేషాలు తెలిపారు. దేశ వ్యాప్తంగా సనాతన ధర్మప్రచార యాత్రలో భాగంగా జిల్లాకు విచ్చేసిన స్వామీజీ శనివారం ఉదయం 10.30 గంటలకు హరిజన వాడలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. సాయంత్రం స్థానిక మారుతీనగర్‌లోని రామాలయంలో శ్రీశారదా చంద్రమౌళీశ్వర పూజలు, గోదాదేవి పూజలు నిర్వహించిన అనంతరం స్వామీజీ అనుగ్రహ భాషణం ఉంటుందన్నారు. ఆదివారం ఉదయం 10.30 గంటల కు రామనగర్‌లోని శ్రీరామ కల్యాణమండపం వేదికగా జరిగే ఏపీ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య సమావేశానికి విశిష్ట అతిథిగా విచ్చేసి ప్రసంగిస్తారన్నారు. సాయంత్రం 5 గంటలకు కృష్ణ కళామందిరంలో జరిగే ఆధ్యాత్మిక సమావేశంలో స్వామివారి దివ్య సందేశముంటుందని వివరించారు. 8, 9 తేదీల్లో కదిరి ప్రాంతంలో పర్యటిస్తారన్నారు. ఖాద్రీ నరసింహస్వామి ఆలయం వేదికగా పలు కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు.

పరిశ్రమల ఏర్పాటుకు రాయితీలు

- జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం సుదర్శన్‌బాబు



మాట్లాడుతున్న జీఎం సుదర్శన్‌బాబు

ధర్మవరం టౌన్: జిల్లాలో నిరుద్యోగులు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఎన్నో రాయితీలను అందిస్తోందని జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం సుదర్శన్‌బాబు తెలిపారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుపై ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు స్థానిక ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. పరిశ్రమల ఏర్పాటుకు భూ కేటాయింపు, త్వరిత గతిన రాయితీలతో కూడిన రుణాలను ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో బాలానాయక్, జోనల్ మేనేజర్ నాగేశ్వర్‌రావు, ఏపీఐఐసీ మేనేజర్ నాంచారయ్య, జితేంద్రకుమార్, సిండికేట్ బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌యూపీపీ క్యాలెండర్ ఆవిష్కరణ

అనంతపురం ఎడ్యుకేషన్: రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ నూతన సంవత్సర క్యాలెండర్‌ని కేంద్ర సాహిత్య అకాడమి సభ్యులు ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్‌యూపీపీ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఎర్రిస్వామి, తులసి రెడ్డి, గురివి రెడ్డి, సంజీవకుమార్, గోపాల్, రవికుమార్, హనుమేష్, నవీన్‌కుమార్, పల్లె జయరాం, పల్లె నాగరాజు పాల్గొన్నారు.

నృసింహుని సన్నిధిలో రైల్వే అడిషనల్ డీజీపీ

కదిరి అర్బన్: శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహాస్వామిని శుక్రవారం రైల్వే అడిషనల్ డీజీపీ కిషోర్‌కుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ పచ్చిపులుసు నరేంద్రబాబు, అర్చకులు ఆయనను స్వాగతించారు. ఆయన వెంట డీఎస్పీ శ్రీలక్ష్మీతో పాటు పలువురు ఉన్నారు.



దక్షిణభారత స్థాయికి ఆరు ప్రాజెక్ట్‌లు



ఎంపికైన విద్యార్థులతో గైడ్ టీచర్లు

అనంతపురం ఎడ్యుకేషన్: జవహర్‌లాల్ నెహ్రూ 45వ సైన్స్, మ్యాథ్స్ పర్యావరణ ఎగ్జిబిషన్–18 రాష్ట్రస్థాయి ప్రదర్శనలో సత్తాచాటిన జిల్లా నమూనాలు ఆరు దక్షిణ భారతస్థాయికి ఎంపికయ్యాయి. ఈ నెల 3న నెల్లూరులో ప్రారంభమైన రాష్ట్ర స్థాయి పోటీలు శుక్రవారం ముగిశాయి. జిల్లా నుంచి 12 విద్యార్థుల నమూనాలు, ఆరు ఉపాధ్యాయుల నమూనాలు ప్రదర్శితం కాగా, ఒక ఉపాధ్యాయ, ఐదు విద్యార్థుల నమూనాలు దక్షిణ భారతస్థాయికి ఎంపికయ్యాయి. ఎంపికైన ప్రాజెక్టుల్లో సమీకృత వ్యవసాయం–ఆహార భద్రత (జెడ్పీహెచ్ఎస్ గుత్తికోట విద్యార్థులు అనిల్‌కుమార్, రమేష్ గైడ్ టీచరు బి.శామ్యూల్‌ప్రతాప్), జీవ శాస్త్రంలో లో ఐసీ ద్వారా ఇంటరాక్టివ్ బోధన (కె.మంజుల ఎస్ఏబీఎస్, జెడ్పీహెచ్ఎస్ పాలసముద్రం), మెట్రో నగరాల్లో పర్యావరణ రహిత రవాణా, సమాచార వ్యవస్థ (విద్యార్థి కె.రామతరుణ్, గైడ్‌టీచరు కేఎస్ మధు ఎస్ఏపీఎస్, జెడ్పీహెచ్ఎస్ బాలవెంకటాపురం), అక్వాటివ్ ఫుడ్ ప్రొడెక్షన్ ఫ్రం ఏవీఎన్ వేస్ట్ (విద్యార్థి తరుణ్ చంద్రరావు, గైడ్ టీచరు ఎన్.సతీష్‌కుమార్‌రెడ్డి, జ్ఞానసరస్వతి స్కూల్, అనంతపురం), హైడ్రోజన్ వాటర్ (విద్యార్థులు గుల్జార్‌బాను, శిరీష, గైడ్ టీచరు ఎం.రాధమ్మ జెడ్పీహెచ్ఎస్, ధనాపురం), స్మార్ట్ గ్యారేజ్ మానటరింగ్ సిస్టమ్ (విద్యార్థులు సురేష్‌నాయక్, వెంకటేష్‌నాయక్, గైడ్ టీచరు వీజీఐ నివేదితరాణి, జెడ్పీహెచ్ఎస్ చియ్యేడు) ఉన్నాయి. దక్షిణభారత సైన్స్ పోటీలు ఈనెల 7 నుంచి 11 వరకు హైదరాబాద్‌లో ఉంటాయని సైన్స్‌సెంటర్ క్యూరేటర్ వెంకటరంగయ్య తెలిపారు.

పెల్లుబికిన జనాగ్రహం

- జన్మభూమి సభల్లో కొనసాగిన నిరసనలు
- సమస్యలపై అధికారుల నిలదీత
- ప్రతిపక్ష పార్టీలను అడ్డుకున్న పోలీసులు
- మిస్సమ్మ స్థలంపై వామపక్షాల నిరసన



జన్మభూమి కార్యక్రమాన్ని అడ్డుకుని ఎమ్మెల్యే, మేయర్‌ను ప్రశ్నిస్తున్న వామపక్ష పార్టీ నేతలు

అనంతపురం అర్బన్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న 'జన్మభూమి – మా ఊరు' సభల్లో జనాగ్రహం వ్యక్తమవుతోంది. ప్రజా సమస్యలు పరిష్కరిస్తామంటూ గొప్పగా ప్రకటించుకుంటున్న ప్రభుత్వానికి ప్రజల నుంచి నిరసనలు ఎదరవుతున్నాయి. జిల్లాలో శుక్రవారం జరిగిన జన్మభూమి గ్రామసభల్లో జనం సమస్యలపై అధికారులను నిలదీశారు. సమస్యలపై ప్రశ్నించిన ఎస్సార్ సీపీ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు.

రుణమాఫీ, ఇన్‌పుట్ సబ్సిడీ ఎక్కడ

కూడేరు మండలం కొర్రకోడులో జన్మభూమి సభలో రుణమాఫీ, ఇన్‌పుట్ సబ్సిడీ, డ్వాక్రా రుణాలపై శాసనమండలి చీఫ్‌విప్ పయ్యావుల కేశవ్, అధికారులను రైతులు, గ్రామస్తులు నిలదీశారు. ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదని ఎన్‌పీకుంట దనియాన్ చెరువులో జరిగిన జన్మభూమి గ్రామసభను రైతులు అడ్డుకున్నారు.

సమస్యలపై ప్రతిపక్షపార్టీ నాయకుల నిరసనలు

☛ కళ్యాణదుర్గం నియోజకవర్గం కంబదూరు మండలం పాళ్యూరులో జరిగిన గ్రామసభలో వైఎస్సార్‌సీపీ నాయకుడు తిమ్మారెడ్డి, కాంగ్రెస్ నాయకుడు రాంభూపాల్‌రెడ్డి అధికారులను నిలదీశారు. జన్మభూమిలో ఇచ్చిన హామీలు ఏవీ నెరవేర్చకుండా మరోసారి చెవిలో పువ్వులు పెట్టేందు వచ్చారా అంటూ అధికారులు, ప్రజాప్రతినిధులకు పూలు అందజేసి నిరసన తెలపడంతో పోలీసులు వారిని సభ నుంచి గెంటేశారు. దీంతో వారు రోడ్డపై బైఠాయించిన నిరసన తెలిపారు.

☛ ప్రజాసమస్యలు పరిష్కరించలేదంటూ కుందుర్పి మండలం బెస్తరపల్లిలో జరిగిన సభలో వైఎస్సార్‌సీపీ నాయకులు రామదాసు, రవి, బీటీ రాము, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాసులు, రాజేష్‌లు అధికారులను అడ్డుకున్నారు. సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు కాకుండా టీడీపీ కార్యకర్తలకే అందిస్తున్నారంటూ అధికారులతో వాదనకు దిగారు.

☛ బ్రహ్మసముద్రం మండలం నాగిరెడ్డిపల్లిలో జరిగిన జన్మభూమి సభలో సమస్యలపై అధికారులను వైఎస్సాసీపీ మండల కన్వీనర్‌రామాంజినేయులు ప్రశ్నించారు. దీంతో అతన్ని పోలీసులు అడ్డుకున్నారు. ప్రజాసమస్యలను చెప్పకోవడానికి అవకాశం ఇవ్వనప్పుడు జన్మభూమి నిర్వహించడం ఎందుకని నిలదీశారు.

సమస్యలపై నిలదీత

☛ ఎన్నిసార్లు విన్నవించినా గ్రామంలో రోడ్లు నిర్మించలేదని, అర్హులైన వారికి పింఛన్లు ఇవ్వలేదని, ఏ సమస్యలు పరిష్కరించలేదని గోరంట్ల మండలం బుదిలి గ్రామస్తులు మండిపడ్డారు. గ్రామంలో జరిగిన సభలో సమస్యలపై జాయింట్ కలెక్టర్‌ని గ్రామస్తులు నిలదీశారు.

☛ మరుగొడ్లు నిర్మించుకోండంటూ ఒత్తిడి చేశారు. తీరా కట్టుకున్న తర్వాత బిల్లులు ఇవ్వలేదంటూ గుమ్మఘట్ట మండలం గలగల, కేపీ దొడ్డి గ్రామాల్లో జరిగిన జన్మభూమి సభల్లో లబ్ధిదారులు అధికారులను నిలదీశారు.

మిస్సమ్మ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలి

అనంతపురం న్యూసిటీ: అభివృద్ధి పేరుతో పేద రైతుల లక్షల ఎకరాల భూములను స్వాధీనం చేసుకుంటున్న సర్కార్... అన్యాక్రాంతమైన ఏడెకరాల మిస్సమ్మ స్థలాన్ని ఎందుకు స్వాధీనం చేసుకోవడం లేదని వామపక్ష పార్టీ నేతలు ఇండ్ల ప్రభాకర్ రెడ్డి, అల్లీపీరా, వెంకటనారాయణ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి, మేయర్ స్వరూపను నిలదీశారు. గురువారం 20వ డివిజన్‌లో శుక్రవారం నిర్వహించిన జన్మభూమి సభను వామపక్ష పార్టీ నేతలు అడ్డుకున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పదేళ్లుగా పోరాడుతున్నా అన్యాక్రాంతమైన మిస్సమ్మ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం లేదన్నారు. ఆ స్థలాన్ని కబ్జా చేసిన బీఎస్‌ఆర్ సోదరులు టీడీపీలో చేరాక, ఇక స్వాధీనం చేసుకుంటుందన్న నమ్మకం కూడా లేకుండా పోయిందన్నారు. ఎమ్మెల్యే, మేయర్ పేదల పక్షాన నిలబడాలనీ, అవసరమైతే రాజీనామా చేసి తాము చేసే పోరాటంలో భాగస్వామ్యులు కావాలన్నారు. అప్పుడు వారిని ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారన్నారు. మరుగుదొడ్లు నిర్మించకపోవడంతో మహిళలు బహిర్భూమికి చెంబు పట్టుకుని కంప చెట్ల వెళ్లే దౌర్భాగ్య పరిస్థితి నెలకొందన్నారు.

అరాచకాలు చేస్తే సహించం

ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి ముఠా రాజకీయాలు చేస్తున్నారనీ, పోలీసులపై నోరుపారేసుకుంటున్నా పోలీసులు వంగి వంగి సలాంలు చేస్తున్నారని వారు ఆరోపించారు. ఎక్కడి నుంచో వచ్చి నగరంలో దౌర్జన్యాలకు పాల్పడితే సహించేది లేదని వామపక్ష పార్టీల నాయకులు హెచ్చరించారు.

జన్మభూమి.. మొక్కుబడి తంతు

- మాలగుండ్ల శంకరనారాయణ



విలేకరులతో మాట్లాడుతున్న శంకరనారాయణ

సోమందేపల్లి: రాష్ట్ర ప్రభుత్వం 'జన్మభూమి – మా ఊరు' సభలు మొక్కుబడిగా నిర్వహిస్తోంది తప్ప... ప్రజా సమస్యలు పరిష్కరించడానికి కాదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హిందూపురం పార్లమెంటరీ అధ్యక్షుడు శంకరనారాయణ విమర్శించారు. శుక్రవారం ఆయన సోమందేపల్లిలో విలేకరులతో మాట్లాడారు. నాలుగు విడతలుగా చేపట్టిన 'జన్మభూమి' కార్యక్రమానికి ఎన్ని అర్జీలు వచ్చాయి...? వాటిలో ఎన్ని పరిష్కరించారన్నది ప్రజలకు తెలపాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందన్నారు. ఇక స్థానిక ఎమ్మెల్యే బీకే పార్థసారథికి సంపాదన మీద ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో లేదన్నారు. పరిశ్రలు వస్తే వారి నుంచి కమీషన్లు తీసుకుని ఆర్థికంగా బలపడటానికి ప్రయత్నిస్తున్నాడన్నారు. గోరంట్ల పట్టణంలోని తాగునీటి సమస్య పరిష్కారంలోనూ ఎమ్మెల్యే విఫలమయ్యారన్నారు. టీడీపీ ప్రభుత్వంపై అన్ని వర్గాల్లోనూ అసంతృప్తిగా ఉన్నాయనీ, అందువల్లే జనమంతా జన్మభూమి సభలను బహిష్కరిస్తూ తమ నిరసన తెలుపుతున్నారన్నారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వెంకటరత్నం, సర్పంచ్ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

నేడు విద్యార్థులకు పోటీలు

అనంతపురం ఎడ్యుకేషన్: 'జన్మభూమి–మా ఊరు' కార్యక్రమంపై 6–10 తరగతుల విద్యార్థులకు శనివారం స్థానిక సైన్స్ సెంటర్‌లో వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్లు సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్ట్ అధికారి సుబ్రమణ్యం ఓ ప్రకటనలో తెలిపారు. సంక్షేమ పథకాలు, స్వచ్ఛాంధ్ర, హెల్త్, ఎడ్యుకేషన్ ప్రొఫైల్, నేచురల్ రీసోర్సెస్, ప్రైమరీ సెక్టార్, టెక్నాలజీ ఫర్ గుడ్ గవర్నెన్స్, విలేజ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్‌ప్లాన్ అంశాలపై వ్యాసరచన, వక్తృత్వ, పెయింటింగ్ పోటీలు ఉంటాయన్నారు. విజేతలకు ఈనెల 11న సీఎం చంద్రబాబు ప్రశంసాపత్రాలు అందజేస్తారని వెల్లడించారు.

ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారు

మంత్రి సునీతపై తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ధ్వజం



రామగిరి: రాప్తాడులో మంత్రి పరిటాల అనుచరులు బంధుగణం ప్రజాధనాన్ని యథేచ్ఛగా లూటీ చేస్తోందని వైఎస్సార్‌సీపీ రాప్తాడు సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం చెన్నేకొత్తపల్లి మండలంలోని నాగసముద్రంలో మత్స్యకారుల కుటుంబాలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, యాలేరు, నాగసముద్రం గ్రామాల్లో చెరువుల్లో 50 సంవత్సరాలుగా మత్స్యకారులే చేపలు వదులుకుని జీవనోపాధి పొందేవారన్నారు. అయితే ప్రస్తుతం మంత్రి అనుచరులే వాటిని ఆక్రమించుకుని పేదల పొట్ట కొట్టారన్నారు. ఇక జీవో 22 ద్వారా హంద్రీనీవా కాలువ పిల్ల వ్యవస్థను మంత్రి పరిటాల సునీత రద్దు చేయించడం సిగ్గు చేటన్నారు. పిల్ల కాలువల ద్వారా నీరు వదిలితే రాప్తాడు నియోజకవర్గంలో 76వేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చన్నారు. ప్రభుత్వానికి నెలరోజులు గడువు ఇస్తున్నామని ఆలోపు రాప్తాడు నియోజకవర్గంలోని హంద్రీనీవా కాలువ పిల్ల కాలువ వ్యవస్థను పునరుద్దరించేందుకు టెండర్లు పిలవకపోతే తానే నియోజకవర్గంలోని రైతాంగాన్ని ఆదుకునేందుకు ఉచిత బోర్లు తవ్విస్తానన్నారు.

ప్రశ్నిస్తే గొంతు నొక్కేస్తారా ?

- కడప సభలో సీఎం దిగజారుడుతనం సిగ్గుచేటు
- ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్‌రెడ్డి

అనంతపురం సప్తగిరి సర్కిల్: 'జన్మభూమి' సభలో సమస్యలపై మాట్లాడితే మైకు లాక్కునే స్థాయికి సీఎం దిగజారడం సిగ్గుచేటని ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్ రెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం సాయంత్రం ఆయన వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. జన్మభూమి కార్యక్రమం పెద్ద ప్రహసనంగా మారిందన్నారు. ప్రతిసారీ పింఛన్, ఇళ్ల స్థలాల కోసం అర్జీలు తీసుకోవడం... వాటిని చెత్తబుట్టపాలు చేయడం ఈ ప్రభుత్వానికి అలవాటైపోయిందన్నారు. పోలవరం, ప్రత్యేకహోదా, రైల్వేజోన్ సాధన, కడప స్టీల్ పరిశ్రమ ఏర్పాటు వంటి ప్రధాన సమస్యలపై పట్టించుకోకుండా... 'జన్మభూమి' సభల ద్వారా సీఎం ప్రజలను మాయ చేస్తున్నారన్నారు. పోలవరం ప్రాజెక్టును 2017 కల్లా పూర్తి చేస్తామని చెప్పిన చంద్రబాబు... ప్రస్తుతానికి దిమ్మెలు కూడా కట్టలేదన్నారు. పోలవరం 2022 నాటికైనా పూర్తవుతుందో..? కాదో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ఇక దుర్గగుడిలో తాంత్రిక పూజలపై రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి పేరిట చంద్రబాబు సర్కార్ దేవాలయాలు, మసీదులు, గాంధీ విగ్రహాలను కూల్చేస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోందని, అందువల్లే మహిళలపై అత్యాచారాలు, హత్యలు పెరిగాయన్నారు. వీటిని నియంత్రించాల్సిన లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలమైందన్నారు.

విద్యావ్యవస్థ నిర్వీర్యానికి కుట్ర

పాఠశాల ఉపాధ్యాయులను నోడల్ అధికారులుగా నియమించి పాఠశాల విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం కంకణం కట్టుకుందని గోపాల్ రెడ్డి విమర్శించారు. బయోమెట్రిక్ విధానం ద్వారా ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేయడం తప్ప ఒరిగిందేమీ లేదన్నారు. గతంలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో దోమలపై దండయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారనీ, అయితే దోమలు పోలేదు కానీ విద్యార్థులు చదువులు మాత్రం నాశనం అయ్యాయన్నారు. దోమలపై దండయాత్ర చేసే బదులు వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని హితవుపలికారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొర్రపాడు హుస్సేన్‌పీరా, పార్టీ నగర అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

సతి స్థానంలో పతి



ఈ చిత్రంలో చీఫ్ విప్ పల్లె రఘునాథరెడ్డి ఎడమవైపు కూర్చున్న వ్యక్తి పాతబత్తలపల్లి సర్పంచ్ లీలావతి భర్త రమణారెడ్డి. శుక్రవారం గ్రామంలో జరిగిన 'జన్మభూమి – మాఊరు' సభలో ఇలా దర్జా చూపారు. వాస్తవానికి ప్రజాప్రతినిధులు మాత్రమే వేదికపై కూర్చోవాలి. కానీ రమణారెడ్డి మాత్రం భార్యను ఇంట్లో ఉంచేసి అందరి ముందు ఇలా అధికారం చూపారు. సర్పంచ్‌లాగా ఫోజులు కొట్టారు. ఇక్కడే ఉన్న చీఫ్‌విప్‌గానీ, జెడ్పీ చైర్మన్ నాగరాజు, డీఆర్‌డీఏ పీడీ రామారావు ఇదేమీ పట్టనట్లు కార్యక్రమం నిర్వహించడం విమర్శలకు తావిస్తోంది. ఇదే వేదికపై టీడీపీ మండల కన్వీనర్ మైలే శంకర ముందు వరుసలో కూర్చోగా, పలువురు అధికారులు కుర్చీలు లేక వెనుకవైపు నిలబడి ఉండటం విశేషం.

ప్రజా సంకల్ప యాత్ర

మనవడ్ని చూసినాం.. చాలు



'మా లాంటి వాళ్ల కోసం మా మనవడు (వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి) ఎండల్లో నడిసొస్తాండాడంటే చూడాలని వచ్చినాం. ఆయన్ను చూసినాం. మా బాగోగులు అడిగినాడు. సొంత బిడ్డలా మాట్లాడినాడు. పెద్దాయన్ను (వైఎస్ రాజశేఖరరెడ్డి)ని దగ్గర నుంచి చూసినట్లుండాది. మా మనవడు అధికారంలోకి రాగానే ముసలోళ్లకంతా నెలకు రూ.2వేల పింఛన్ ఇస్తామన్నాడు. ఊరూరా ఇదే విషయం చెబుతాం. అందరూ దీవిస్తా ఉండాం. మా మనవడు కచ్చితంగా సీఎం అవుతాడు..' అంటూ కురబపల్లెకు చెందిన వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా పుంగనూరు నియోజకవర్గంలోని గాండ్లపల్లె నుంచి పాదయాత్రగా బయలుదేరిన జననేత అక్కడే ఉన్న వృద్ధుల్ని కలిశారు. ఆప్యాయంగా పలకరించి వారి బాగోగులు అడగడంతో వృద్ధులు ఉప్పొంగిపోయారు. – చిత్తూరు అర్బన్

మాఫీ లేదు..పెట్టుబడీ లేదు



సాక్షి, చిత్తూరు : ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం చిత్తూరు జిల్లా సదుం మండలం గాండ్లపల్లెలో వరి రైతు సుధాకర్‌తో జననేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడారు. రైతుతో కలిసి ధాన్యం తూర్పారబట్టారు. అనంతరం అన్నదాత కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏం అడిగారంటే..

జగన్: ఈ వరి ధాన్యం ఏ రకం?
రైతు: సోనామసూరి సార్
జగన్: ఎకరాకు ఎంత ఖర్చవుతుంది?
రైతు: రూ.30 వేల వరకు అవుతుందన్నా..
జగన్: ఎంత దిగుబడి వస్తుంది?
రైతు: 25 బస్తాల వరకు..
జగన్: ఖర్చులు పోను ఎంత మిగులుతుంది?
రైతు: ఏం మిగలట్లేదు సార్. 75 కేజీల బస్తా రూ.1000. ఇంకా రూ.5 వేలు చేతి నుంచే పడుతోంది. పాడి ఉండబట్టి ఇల్లు గడుస్తోంది.
జగన్: బ్యాంకులో ఎంత రుణం ఉంది? అప్పు మాఫీ అయ్యిందా?
రైతు : రూ.1లక్ష దాకా అప్పు ఉంది. ఒక్క రూపాయీ మాఫీ కాలేదు సార్. చంద్రబాబు నాయుడు మోసం చేసినాడు. బ్యాంకు నుంచి రెండు రోజులకొక సారి వడ్డీ అయినా కట్టాలని ఫోన్ వస్తా ఉండాది. పెట్టుబడులు చూసుకుందుమా..? అప్పులు కట్టుకుందుమా?. ఆ మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ఉన్నపుడు రూ.50 వేల దాకా మాఫీ అయ్యింది
జగన్: పాలలో అయినా మిగులుతోందా?
రైతు: ఆడికాడికి సరిపోతా ఉండాది సార్..
జగన్: పాలు లీటర్‌కు రూ.4 రాయితీ ఇస్తామని హామీ ఇచ్చాం తెలిసిందా?
రైతు: తెలిసింది సార్. బాగుంది. పాలపై రాయితీ ఇస్తే చాలా మంచిది. రైతు భరోసా కింద రూ.12,500 ఇస్తారని కూడా తెలిసింది.



కదిలిన జగన్ సైన్యం



గాండ్లపల్లెలో రైతులు ప్రేమగా చుట్టిన తలపాగాతో జననేత జగన్‌మోహన్‌రెడ్డి



ఆనంద క్షణం..



అదిగదిగో అన్న..



జ




తలపాగా ఇ



నవరత్నాలు తెస్తా : అకా







చెల్లెమ్మ అభివాదం..



జగనన్న అభిమానం..



రాజన్న బిడ్డను చూడాలని..

అనురాగ హారతి



గాండ్లపల్లెలో హారతి పడుతున్న అక్కాచెల్లెమ్మలు

ఆత్మీయ సెల్ఫీ



జగనన్నతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

చిరు కానుక



యాదవ సంఘం నాయకుల కానుక

విన్నపాలు



కందూరు క్రాస్ వద్ద అక్కాచెల్లెమ్మల వినతి

మనువడి ఆప్యాయత



గాండ్లపల్లెలో తాతయ్యను పలకరిస్తూ..

దివ్యమైన భరోసా



సదుంలో దివ్యాంగుడితో మాట్లాడుతూ..



జనకెరటం : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని సదుంలో జరిగిన బహిరంగ సభకు తరలివచ్చిన అశేష జనం

గుండె నిండా సంకల్పం..
లక్ష్య సాధనపై పట్టుదల..
ప్రజలతో మమేకమవ్వాలనే
బలమైన కాంక్ష..
ఎంచుకున్న మార్గంపై విశ్వాసం..
వెంట అనుసరిస్తున్న వేలాది జనం..

.. ఇవీ వైఎస్సార్‌సీపీ అధినేత..విపక్ష నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నవ్యోత్సాహంతో పాదయాత్రలో ముందుకు నడిపిస్తున్న అంశాలు.. మెండైన ఆత్మవిశ్వాసంతో అలుపెరుగని ఆయన అడుగులు రాష్ట్ర చరిత్రను ప్రభావితం చేస్తున్నాయి. ఉదయం తొలి అడుగు పడింది మొదలు చీకటి పడ్డాక బస చేరేవరకూ జనం మధ్యే ప్రస్థానం.. రాజన్న వారసత్వంగా పుణికిపుచ్చుకున్న చెరగని చిరునవ్వు.. సామాన్యుడ్ని అక్కున చేర్చుకునే ప్రేమానురాగం ఈ సంకల్ప సూరీడి విశిష్టతలు. ఇవి చూసే చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ పల్లె ప్రజలు తమ నాయకుడొచ్చాడని సంబర పడుతున్నారు.. ప్రేమతో అభిమానాలు కురిపిస్తున్నారు.

Praja Sankalpa Yatra

నే ఉత్సాహం



రైతు బిడ్డగా..



లా చుట్టాలి..



క్కచెల్లెమ్మలకు భరోసా ఇస్తున్న జననేత



అధైర్యపడొద్దు అండగా ఉంటా..



నేనున్నానని : దివ్యాంగుడికి ధైర్యంచెబుతూ..

అభిమానం తోడుగా..



తాత కష్టం వింటున్న మనుమడు

సోకితే పంట బూడిద

- పండ్లు, కూరగాయల పంటలకు బూడిద తెగులు
- సమగ్ర సస్యరక్షణ చర్యలు తప్పనిసరి
- ఉద్యాన పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త శ్రీనివాసులు



బీర

కాయతొలిచే పురుగుతో దెబ్బతిన్న టమాట

అనంతపురం అగ్రికల్చర్:

ప్రస్తుతం పగలు ఎండ, రాత్రి చలి వాతావరణం కొనసాగుతుండడంతో అన్ని రకాల కూరగాయల పంటలు, పండ్ల తోటలకు బూడిద తెగులు ఆశించి నష్టం కలిగిస్తోందని రేకులకుంట వైఎస్సార్ ఉద్యాన పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.శ్రీనివాసులు తెలిపారు. ముఖ్యంగా తీగజాతి పంటలైన కాకర, బీర, గుమ్మడి, సొర, చిక్కుడు అలాగే కర్బూజా, కళింగర, దోస లాంటి పంటలకు బూడిద తెగులు ఆశించినందున సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. శుక్రవారం స్థానిక ప్రాంతీయ ఉద్యాన శిక్షణ కేంద్రంలో ప్రిన్సిపల్ ఎస్.చంద్రశేఖర్‌గుప్తా ఆధ్వర్యంలో కూరగాయల పంటల సాగుపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన సస్యరక్షణ చర్యలను వివరించారు.



హాజరైన రైతులు (ఇన్‌సెట్) మాట్లాడుతున్న డాక్టర్ శ్రీనివాసులు

బూడిద తెగులు లక్షణాలు..

ఆకులపై బూడిద చల్లినట్లుగా తెల్లగా చిన్నపాటి గుండ్రటి వలయాలు ఏర్పడి తర్వాత ఆకు అంతటికీ విస్తరిస్తాయి. దీని వల్ల కిరణజన్య సంయోగక్రియ జరగకుండా ఆకులు రాలిపోతాయి. బూడిద తెగులు శిలీంధ్రం ఆకులతో పాటు పూత, కాయలపై కూడా వస్తుంది. దీంతో దిగుబడులు తగ్గిపోయి నష్టం ఎక్కువ కలిగిస్తుంది.

నివారణ ఇలా...

బూడిద తెగులు నివారణకు మొదటి దఫాగా 2.5 గ్రాముల కార్బండిజమ్ + డైథేన్ ఎం–45 కలిపిన మందు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. రెండోసారి 2 మి.లీ హెక్సాకొనజోల్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఉధృతి ఎక్కువగా ఉంటే మూడో సారి 0.5 నుంచి 1 గ్రాము మైక్లోబుటానిల్ లీటర్ నీటికి కలిపి మొక్క అంతా బాగా తడిచేలా పిచికారీ చేసుకోవాలి.

బూజు తెగులు

ప్రస్తుతం నెలకొన్న వాతావరణంలో పంటలకు స్పటిక తెగులు, బూజు తెగులు (డౌనీమిల్డీ) ఆశిస్తోంది. ఇది ఆకు అడుగుభాగాన శిలీంధ్రాలను ఆశించడం వల్ల ఆకు పైభాగం పసుపు గోధుమ రంగులోకి మారుతుంది. క్రమేణా కాలిపోయినట్లుగా తయారై దిగుబడులపై ప్రభావం చూపిస్తుంది.

నివారణ ఇలా..

బూజు తెగులు నివారణకు 2 గ్రాము రిడోమిల్ ఎంజెడ్ లేదా 0.5 గ్రాముల టిబుకొనజోల్ + మెటిరామ్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. వారం రోజుల తర్వాత మరోసారి అదే మందును పిచికారీ చేసుకుంటే తెగులు అదుపులోకి వస్తుంది.

కాయతొలిచే పురుగు

అన్ని రకాల కూరగాయల పంటల్లో కాయతొలిచే పురుగు (శనగపచ్చపురుగు) ఆశించి నష్టం కలిగిస్తుంది. నివారణలో భాగంగా తొలిదఫాగా 3 మి.లీ వేపనూనె లేదా వేపగింజల కషాయం లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి. రెండో సారి లార్వా పురుగులు చిన్నవిగా ఉన్నపుడు 250 లార్వాలకు సమానమైన ఎన్‌పీవీ ద్రావణం లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి. మూడోసారి ఓటీ ద్రావణం లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. గుడ్లు, లార్వాదశ రెండూ ఉన్నపుడు 1 గ్రాము థయోడికార్బ్ లేదా 2 మి.లీ ప్రొపినోఫాస్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకుంటే సమర్థవంతగా నివారించుకోవచ్చు.

కొనుగోళ్లు బంద్

- ఆందోళనలో వేరుశనగ రైతులు
- గోదాము నిండి పోయిందంటున్న అధికారులు



శుక్రవారం యార్డుకు వచ్చిన వేరుశనగ కాయలు

అనంతపురం అగ్రికల్చర్: వారం రోజుల విరామం తర్వాత గురువారం ప్రారంభమైన వేరుశనగ కొనుగోలు కేంద్రం... మళ్లీ శనివారం నుంచి బంద్ కానుంది. ఇప్పటివరకు కొనుగోలు చేసిన కాయలతో గోదామలు నిండిపోవడం, ఇక్కడి నుంచి తరలింపులో తీవ్ర జాప్యం అవుతుండటంతో కొనుగోళ్లకు అంతరాయం కలుగుతోంది. దీంతో చాలా మంది రైతులు రోజుల తరబడి పడిగాపులు కాస్తున్న దుస్థితి నెలకొంది. నాఫెడ్, ఆయిల్‌ఫెడ్ లేదా మంత్రులు, కలెక్టర్ రైతుల కష్టాలపై దృష్టి సారించే పరిస్థితి లేకపోవడంతో వేరుశనగ రైతులకు తిప్పలు తప్పడం లేదు. వారం రోజుల విరామం తర్వాత గురువారం ప్రారంభమైన కొనుగోలు కేంద్రానికి రైతులు పెద్ద ఎత్తున కాయలు తీసుకువచ్చారు. శుక్రవారం మరింత ఎక్కువ మంది వేరుశనగ కాయలు తీసుకురావడంతో నిర్వాహకులు చేతులెత్తేశారు. గోదాములు నిండిపోవడంతో శనివారం నుంచి కొనుగోళ్లు బంద్ చేస్తున్నట్లు రుద్రంపేట పీఏసీఎస్ అధ్యక్షుడు ఓబుళనాయుడు ప్రకటించారు. సరుకు తరలించిన తర్వాత సీనియార్టీ ప్రకారం రైతులకు ఫోన్లు చేసి వేరుశనగ కొనుగోళ్లు చేపడతామన్నారు. అనంతపురంతో పాటు మరో 8 కేంద్రాల్లో కూడా కొనుగోళ్లు నిలిపేసినట్లు తెలుస్తోంది.

మౌజన్ హత్య కేసును సీబీఐకి అప్పగించాలి



మాట్లాడుతున్న గయాజ్‌బాషా

అనంతపురం: రాజమహేంద్రవరం జాంపేట మసీదు మౌజన్ మహమ్మద్ ఫారూఖ్ హత్య కేసు, ఖురాన్ కాల్చివేత ఘటనలపై సీబీఐతో విచారణ జరిపించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు గయాజ్‌బాషా (మున్నా) డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మౌ జన్ హత్య కేసులో ఎలాంటి విచారణ చేయకుండా గుంతకల్లు వాసి కారకుడం టూ అరెస్ట్ చేశారన్నారు. దొంగతనానికి వచ్చి మౌజన్‌ను హత్య చేశాడని పోలీసులు చెబుతున్న మాటల్లో పొంతన లేదన్నారు. మసీదుల్లో డబ్బులు, నగలు వంటివి ఎవరూ దోచుకోరనే సంగతి ప్రపంచానికి తెలుసన్నారు.

కూల్చివేతలు, దౌర్జన్యాలు దారుణం

వైఎస్సార్ కడప జిల్లా మైదుకూరులో 200 ఏళ్ల పురాతన దస్తగిరి దర్గాను కూల్చడాన్ని ప్రశ్నించిన ముస్లింలపై కేసులు నమోదు చేయడం దారుణమన్నారు. కృష్ణా జిల్లాలో అర్ధరాత్రి పూరాతన మసీదును కూల్చివేశారన్నారు. కదిరి పట్టణంలో బొరుగుల రఫీ అనే వ్యక్తిని విచారణ పేరుతో పోలీసులు చితకబాది చంపేశారని ఆరోపించారు. మసీదులు, దర్గాలకు ప్రభుత్వ ఖర్చుతో సీసీ కెమరాలు ఏర్పాటు చేయించాలన్నారు. రాత్రివేళల్లో పోలీసు గస్తీ ఉంచాలని డిమాండ్ చేశారు. ముస్లిం మైనార్టీలను నిర్లక్ష్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి దాదాఖలందర్, షేక్షావలి, సిలార్ వలి, షబ్బీర్, ఖాలిక్, రోషన్ జమీర్, అఫ్రోజ్, దాదాపీర్, బాబ్జాన్, ఇమ్రాన్‌ఖాన్ పాల్గొన్నారు.

తగ్గిన ఉష్ణోగ్రతలు

- జిల్లా వ్యాప్తంగా పెరిగిన చలి తీవ్రత

అనంతపురం అగ్రికల్చర్: రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గిపోవడంతో జిల్లా వ్యాప్తంగా చలితీవ్రత పెరిగింది. శుక్రవారం మడకశిర మండలంలో 11.2 డిగ్రీలు, తనకల్లు మండలంలో 11.9 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఇక అగళిలో 12.3 డిగ్రీలు, రొద్దంలో 12.7 డిగ్రీలు, నల్లమాడలో 12.9 డిగ్రీలు, అమడగూరులో 13.3 డిగ్రీలు, ఎన్‌పీకుంటలో 13.4 డిగ్రీలు, తలుపులలో 13.6 డిగ్రీలు, హిందూపురం, గాండ్లపెంటల్లో 13.7 డిగ్రీలు, కనగానపల్లి, చిలమత్తూరుల్లో 13.8 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గంటకు 5 నుంచి 10 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి. ఈనెల 6 నుంచి 10వ తేదీ వరకు ఇదేరకమైన వాతావరణ పరిస్థితులుంటాయని రేకులకుంట వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు తెలిపారు.

ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు

- పశుశాఖ డైరెక్టరేట్ ఫొడ్డర్ జేడీ డాక్టర్ శివప్రసాదరావు



అనంతపురం అగ్రికల్చర్: జిల్లాలో గడ్డి కొరత ఏర్పడకుండా ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు, మెగా పశుగ్రాస క్షేత్రాల పథకాలు అమలు చేస్తున్నట్లు పశుసంవర్ధకశాఖ డైరెక్టరేట్‌కు చెం దిన ఫొడ్డర్ విభాగం జేడీ డాక్టర్ డి.శివప్రసాదరావు తెలిపారు. పశుగ్రాస క్షేత్రాల పథకం అమలు తీరు తెన్నులను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు శుక్రవా రం జిల్లాకు వచ్చిన ఆయన.. స్థానిక పశుశాఖ జేడీ ఛాంబర్‌లో జేడీ డాక్ట ర్ బి.సన్యాసిరావు, డీడీ డాక్టర్ కె.సుబ్రమణ్యం తదితరులతో స మావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... జిల్లాలో 6 వేల ఎకరాల్లో ఊరూరా పశుగ్రాస క్షేత్రాల పథకం అమలు చేయాలని నిర్ణయించగా.. ప్రస్తుతానికి 3 వేల ఎకరాలకు పైబడి గడ్డి సాగవుతోందన్నారు. ఇందు కోసం మొదటిదశ కింద రూ.47 లక్షల సబ్సిడీ విడుదలైందన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, ఎన్‌జీఓలకు రాయితీలు కల్పించి మెగా పశుగ్రాస క్షేత్రాల అమలుపై దృష్టి సారిం చామన్నారు. 'మన కోడి' పథకం కింద త్వరలోనే జిల్లాకు పెరటికోళ్ల పెంపకం యూనిట్లు మంజూరు చేసే అవకాశం ఉందని తెలిపారు.

చేనేత కార్మికుల సమస్యలపై పోరాటం

- సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీశ్ పిలుపు



చేనేత కార్మిక సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జగదీశ్, నాయకులు

అనంతపురం అర్బన్: చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి నాయకులు, కార్యకర్తలు పోరాటం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి డి.జగదీశ్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి రూపొందించిన ఉద్యమ క్యాలెండర్‌ను సంఘం రాష్ట్ర ప్రధాన కార్యద్శి పామిశెట్టి గోవిందుతో కలిసి జగదీశ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగదీశ్ మాట్లాడుతూ, జిల్లాలోని వందలాది కుటుంబాలు చేనేతపై ఆధారపడి జీవిస్తున్నాయన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహం లేక చేనేత రంగం సంక్షోభంలో కూరుకుపోయి నేతన్నలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్నికల సమయంలో చేనేతలకు ఇచ్చిన హామీలేవీ టీడీపీ అమలు చేయడం లేదని మండిపడ్డారు. చేనేతల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి, సంఘం నాయకులు రాజా, పుల్లయ్య, పురుషోత్తం, ఏఐటీయూసీ నగర కార్యదర్శి రాజేశ్‌గౌడ్, ఉప ప్రధాన కార్యదర్శి వి.కృష్ణుడు, నాయకులు రమేశ్, కృష్ణానాయక్ పాల్గొన్నారు.

నేడు విద్యాసంస్థల బంద్

అనంతపురం టౌన్: నారాయణ కార్పొరేట్ పాఠశాలలో ఒత్తిళ్లు భరించలేక 9వ తరగతి విద్యార్థి జ్ఞానసాగర్ ఆత్మహత్య చేసుకున్న నేపథ్యంలో యాజమాన్యం వైఖరిని నిరసిస్తూ శనివారం జిల్లావ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ చేపడుతున్నట్లు ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. విద్యార్థి సంఘాల నేతలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

పీసీఐకి ఫార్మ్-డి పట్టభద్రుల సంతర్పణ

ప్రభుత్వాలు తమ జీవితాలతో చెలగాటమాడుతున్నాయని ధ్వజం

అనంతపురం అర్బన్: ఆరేళ్లపాటు డాక్టర్ ఆఫ్ ఫార్మసీ కోర్సు చేసి సాధించుకున్న తమ డిగ్రీ పట్టాలకు విలువ లేకుండా చేసి తమ జీవితాలతో ప్రభుత్వాలు చెలగాటం ఆడుతున్నాయని ఫార్మ్ – డి పట్టభద్రులు ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులుగా రోడ్లు పట్టాల్సిన దుస్థితి కల్పించారని, ఇదేనా యువతకు ప్రభుత్వాలు చూపేదారి అని మండిపడ్డారు. కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరవధిక ఆందోళనలో భాగంగా శుక్రవారం వినూత్న నిరసన చేపట్టారు. చెవిలో పూలు పెట్టుకుని, ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) ప్లకార్డుకు పూలమాల వేసి అగరబత్తీలు వెలిగించి సంతర్పణ చేశారు. అనంతరం విద్యార్థులు చెరుకురసం విక్రయిస్తూ ప్రభుత్వాలు తమకీ గతి పట్టిస్తున్నాయంటూ నిరసన తెలియజేశారు. ఆ సంఘం అధ్యక్షుడు ఎస్.లక్ష్మికాంత్ మాట్లాడుతూ ప్రభుత్వాల విధానం కారణంగా తమ డిగ్రీలు డాక్టర్లమని చెప్పుకునేందుకు మాత్రమే పనికి వస్తున్నాయన్నారు. ఆరేళ్లపాటు చదివి డిగ్రీ తీసుకున్న తమకు కనీస స్థాయిలోనూ ఉద్యోగాలు కల్పించలేని దౌర్భగ్య పరిస్థితులను ఈ ప్రభుత్వాలు కల్పించాయని ధ్వజమెత్తారు. తమ విషయంలో ప్రభుత్వాలు దిగివచ్చే వరకూ ఆందోళనను వివిధ రూపాల్లో కొనసాగిస్తామని హెచ్చరించారు. వారికి ఎన్ఎస్‌యూఐ నాయకుడు జనార్ధన్‌రెడ్డి, డీవైఎఫ్ఐ నగర కార్యదర్శి బాలకృష్ణ తదితరులు హాజరై సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆఫ్ ఫార్మసీ పట్టభద్రుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాజవర్ధన్, కార్యదర్శి పవన్, నాయకులు భవాని, వంశీ, గోవర్ధన్, మానస, వాణి, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) ప్లకార్డుకు సంతర్పణ చేస్తున్న ఫార్మ్-డి పట్టభద్రులు

క్యాంపస్ ఇంటర్వ్యూలో 24 మంది ఎంపిక

ఎస్కేయూ: డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ వారు నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 24 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కో–ఆర్డినేటర్ డాక్టర్ అనిత తెలిపారు. కెమిస్ట్రీ విద్యార్థులకు నిర్వహించిన ఇంటర్వ్యూల్లో ఎస్కేయూ క్యాంపస్ విద్యార్థులు గణనీయంగా ఎంపికయ్యారన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన వారిని వీసీ రాజగోపాల్, రిజిస్ట్రార్ సుధాకర్‌బాబు, కెమిస్ట్రీ హెచ్ఓడీ ప్రొఫెసర్లు పి.రవీంద్రరెడ్డి, హుస్సేన్ రెడ్డి, రమణ అభినందించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

HOUSE FOR SALE

■ ATP, JNTU దగ్గర, LIC కాలనీలలో 2.5 సెంట్లలో (35 లక్షలలో) నిర్మించబోతున్న 2 Individual Homes బుకింగ్ కొరకు సంప్ర : 8328384465, 9100632003 [A-]

రియల్ ఎస్టేట్

■ ATP-బెంగళూరు హైవే R.K. ఫంక్షన్ హాల్ తర్వాత డూప్లెక్స్ హౌస్‌లు 2BHK కలవు. & ATP, తాడిపత్రి, అమరావతి హైవే కొర్రపాడు దగ్గర్లో 15 సెంట్ల ఫామ్‌హౌస్‌లు కలవు. సంప్ర : అబ్దుల్ : 9502861299 [A-3903]

ప్రగతి రియల్ ఎస్టేట్

■ ATP టౌన్‌కి 6 కి.మీ. లోపు అన్ని రకాల ఇండ్లు, స్థలాలు అపార్ట్‌మెంట్స్ అర్జెంట్‌గా అమ్మబడును / కొనబడును. మీ బడ్జెట్‌లో స్థలం చూపించి క్వాలిటీతో ఇల్లు / కాంప్లెక్స్‌లు నిర్మించి ఇవ్వబడును. బ్యాంక్‌లోన్ సౌకర్యం కల్పించబడును. 9491429708. [A-827]

SITES / PLOTS FOR SALE

■ DTCP అప్రూవ్డ్ సైట్స్/ప్లాట్స్ KIA మోటార్స్ దగ్గర BELకి ఎదురుగా సులభ చెల్లుబాటు సదుపాయముతో సంప్ర॥ 8099761761, ప్రీతి డెవెలపర్స్ ప్రై.లి. www.royalprovince.com. [A-3883]

LAND FOR SALE

■ తిరుపతి to 7KM. NH-18 A కు 292 మీ॥ దూరంలో 1.15 ఎకరాలలో రెసిడెన్షియల్/ కమర్షియ ల్ ల్యాండ్ TUDA Limitsలో 30Fts. రోడ్‌తో అమ్మకానికి కలదు. 9573997225, 8500059810. [H-695863]

Services

GOLD FINANCE

■ Gold Netic బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617542]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 93460 30358 [B-6124]

BUSINESS OFFER



■ మెట్రో ఎంటర్‌ప్రైజెస్ః తక్కువ పెట్టుబడి నుండి పేపర్‌ప్లేట్ మిషన్స్ అమ్మబడును. రా మెటీరియల్ & ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ ఫ్రీ. 5 సం॥ బైబ్యాక్ అగ్రిమెంట్ కలదు. Ph: 9885604905 [G-676397]

■ నిరుద్యోగులకు శుభవార్త! మీ సామర్థ్యం మీద మీకు నమ్మకం ఉందా Eazyspot. Com app listings ద్వారా డబ్బు సంపాదించుకునే అవకాశం కొరకు సంప్ర: 9100889946, 9100889947. [H-695590]

బ్యాటరీస్ / ఇన్వర్టర్స్

■ MICROTEK-LUMINOUS ఇన్వర్టర్లు మరియు అన్ని వాహనముల బ్యాటరీస్ డీలర్ ధరకే లభించును. సంప్ర : 9989999062, 9949816662 [A-]

ASTROLOGY

శ్రీకృష్ణ జ్యోతిష్యాలయం

■ మైసూర్‌కు చెందిన ప్రఖ్యాత జ్యోతిష్యులు శ్రీ జనార్ధన్ జ్యోషి గారు, మీ బొటన వ్రేలి ముద్ర, హస్త రేఖ,జాతకం చూసి సంపూర్ణ భవిష్యత్ చెప్పెదరు.అన్ని సమస్యలకు శాశ్వత, శాస్త్రోక్త, శీఘ్ర పరిష్కారం చూపెదరు. జాతకం లేని వారికి నామశాస్త్రం ప్రకారం చెప్పెదరు. & స్వచ్ఛమైన జాతి రాళ్ళు చెప్పెదరు. సంప్ర: దేవాంగభవనం, రూ.నెం. 301, 1వ రోడ్డు, ATP, 9908626148 [A-3522]

AYURVEDIC



■ శృంగార సమస్య శీఘ్రస్కలనం పలుచని వీర్యం, నరాల బలహీనత, అంగం వంకర & స్తంభించకపోవడం, ఈ సమస్యల కోసం మా గులికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]

Wanted

WANTED

■ అనంతపురం నందు Max Life అడ్వయిజర్స్ కావలెను. జీతం: 10 వేలు + కమీషన్, Age : 26 M/F, వ్యాపారులు, గృహిణులు, రిటైర్డ్ ఉద్యోగులు. సంప్ర: 7799903666, 7013780225. [A-599354]

■ Health way company hiring Tele Callers (F), Sale/Marketing Executives (M & F) for Kadiri. Salary : 10,000/-. Cell : 8886654134, 8886654135. [A-3882]

■ రాజు ఫ్లెక్స్ ప్రింటింగ్ నందు ఫొటోషాపులో అనుభవం ఉన్న డిజైనర్లు కావలెను. తెలుగు టైపింగ్ రావలెను. జీతం : 10,000/– అనుభవం గల వారికి ప్రాధాన్యత. 9866366635, 9177198103. [A-3902]

■ శ్రీ సాయిరాం ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అనంతపురం (లోకల్) నందు జాబ్ చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ రిసెప్షనిస్ట్స్, టెలికాలర్స్, Tally ఆపరేటర్స్, సూపర్‌వైజర్, సేల్స్ బాయ్స్, కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, టీచర్స్, వార్డెన్స్ కావలెను. Qua : 10th to P.G. సంప్ర॥ రాజు రోడ్డు, ATP. Cell: 8977578478 [A-3897]

■ పెద్ద వారికి సేవచేయుటకు యువతీ యువకులు వెంటనే కావలెను. జీతం: 10,000/– ఉచిత భోజనం+ వసతి. ECIL, Hyd. 9502192727, 9000165899. [HA-17107]

■ డా॥ రెడ్డి ఫౌండేషన్ (GROW), నిరుద్యోగులకు ఉద్యోగ నైపుణ్యం నందు శిక్షణ ఇచ్చి, ప్రముఖ కార్పొరేట్ కంపెనీల్లో ఉద్యోగ అవకాశం కల్పించబడును. 7032649941, 9177571665 [A-3901]

■ బెంగళూరు నందు పనిచేయుటకు 10th, ఇంటర్, I.T.I., డిప్లొమా అభ్యర్థులు కావలెను. జీతం : 11 వేలు + PF + ESI, ఎటువంటి ఫీజు లేదు. డైరెక్ట్ జాయినింగ్ : 9642091514 [A-599355]

■ ఉద్యోగాలు: అనంతపురం, ధర్మవరంలో YMMC కంపెనీలో10th, ఇంటర్,డిగ్రీ,28 సం. లోపు యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కలవు.నో ఫీ, రూం ఫ్రీ. 8688427370. [T-0890794]

■ తిరుపతిలోని ప్రముఖ మెన్స్ సెలూన్‌లో పనిచేయుటకు హేర్ కటింగ్, బ్యూటీషన్‌పై అనుభవం ఉన్నవారు కావలెను. 9966608822, 9533333613 [T-881999]

■ మీ జిల్లాలోని LTD కంపెనీలకు సూపర్ వైజర్స్ హెల్పర్స్ ఇన్‌చార్జ్, టీం లీడర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, రూం+ భోజనం ఫ్రీ. 96406 56625, 96407 05668 [G-685]

■ ప్రముఖ సంస్థలో పని చేయుటకు యువతీయువకులు మంచి సువర్ణ అవకాశం. ఆకర్షణీయమైన జీతం. అందరూ అర్హులే. సంప్ర: 7032699299. [M-598535]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ చేతి వ్రాత ద్వారా ప్రతివారం అధిక ఆదాయం, (అందరూ అర్హులే) సంప్రదించండి: మధు సాయి సర్వీసెస్. 7097286312, 7097286317. [H-695931]

■ తాడిపత్రిలో గల ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీ నందు పార్ట్ టైమ్/ ఫుల్ టైమ్ జాబ్ చేయుటకు స్త్రీ/పు కావలెను. ఇన్సెంటివ్ + జీతం ఇవ్వబడును. సంప్ర : 9959519284 [A-]

■ ATP నందు వర్క్ చేయుటకు టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, టీచింగ్ ఫ్యాకల్టీ, వార్డెన్స్, ట్యూటర్స్, సేల్స్ / మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, మనీరికవరి, Tally, అకౌంటెంట్స్ & ఆఫీస్ బాయ్స్, హౌస్ కీపింగ్, వంటమనుషులు కావలెను. 8297196353, 8397269022 [A-3912]

■ Office Clerk / Accountant reqd at ATP Qual: CEC MEC B.Com M.Com MBA. pass/fail Locals prefd, Fresher's / experienced Con: 9515869058. [WB-42737]

■ హోటల్‌లో, హౌస్ కీపర్, హౌస్ కీపింగ్, సూపర్ వైజర్స్, సర్వీసింగ్ స్టాఫ్, బాయ్స్ కావలెను. జీ: 7,500/–, 9గం॥, రూం+భోజనం. అనంతపురం Gooty హైవే. ఫోన్:9700595457, 9100675712. [H-694896]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ద్విచక్ర వాహనం చోరీ

అనంతపురం సెంట్రల్: నగరంలోని తపోవ నంకు చెందిన కిరణ్‌కుమార్ ఇటీవల ముక్కోటి ఏకాదశి రోజున తాడిపత్రి బస్టాండ్‌లో ద్విచక్ర వాహనాన్ని పార్క్ చేసి స్వామి వారి దర్శనం కోసం ఆలయానికి వెళ్లి వచ్చేసరికి తన వాహ నాన్ని దొంగలు ఎత్తుకెళ్లారని వన్‌టౌన్ పోలీసు లకు ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

వ్యక్తిపై దాడి

అనంతపురం సెంట్రల్: నగరంలోని నవోదయ కాలనీలో వన్నూరు వలీ అనే వ్యక్తిపై కొందరు గు ర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి తీవ్రంగా గాయ పర్చారు. అపస్మారకస్థితిలో పడి ఉన్న మారుతీన గర్‌కు చెందిన వన్నూరు వలీని స్థానికులు గుర్తించి హుటాహుటిన ప్రభుత్వాస్పత్రికి తరలించారు. డబ్బు విషయంలో వారి మధ్య తగాద జరిగినట్లు తెలుస్తోంది. బాధితుడి ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

ఏడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ మృతి

అనంతపురం టౌన్: ఏడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ రామన్న చౌదరి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మంత్రి కాలవ శ్రీనివాసులు, శాసన మండలి విప్ పయ్యా వుల కేశవ్‌లు రామన్న భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

నేడు త్యాగరాజ ఆరాధన మహోత్సవం

అనంతపురం కల్చరల్: నగరంలోని మొదటి రోడ్డులో కొలువైన శ్రీ కాశీవిశ్వేశ్వర కోదండ రామాలయంలో శనివారం సంగీత సద్గురువు లు శ్రీత్యాగరాజ ఆరాధన మహోత్సవం జరుగ నుంది. ఈ మేరకు శ్రీ విజయవాణి సంగీత కళానిలయం నిర్వాహకులు మొదలి మురళీకృష్ణ శుక్రవారం ఓ ప్రకటనలో వివరాలందించారు. ఉదయం త్యాగరాజ స్వామివారికి అర్చనలు, పంచామృతాభిషేకాలు, సామూహిక పంచరత్న గాన సేవలు జరుగుతాయని తెలిపారు. సాయంత్రం 6 గంటలకు బెంగళూరు చెందిన మహిళలు కర్ణాటక శాస్త్రీయ సంగీత కచేరీ నిర్వహిస్తారని చెప్పారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్

అనంతపురం

నీలిమ	- రాజాది గ్రేట్
ఎస్వీ సినిమాక్స్	- ఎంసీఏ
త్రివేణి	- టైగర్ జిందాహై
తరంగిణి	- ఒక్క క్షణం
తేజస్విని	- జవాన్
శాంతి	- హలో
సుధ	- 2 కంట్రీస్
గౌరి	- జుమాన్‌జీ
గంగ	- ఒక్క క్షణం
గాయత్రి	- 2 కంట్రీస్
గౌతమి	- ప్రాజెక్టు జడ్

గురువు స్థానం అనిర్వచనీయం

స్వామి విశ్వ చైతన్యానంద



సాయినాథుని ప్రతిమ



సాయి క్యాలెండర్లను విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్: అజ్ఞానాంధ కారాన్ని తొలగించి జ్ఞాన జ్యోతులు వెలిగించే గురువు స్థానం అనిర్వచ నీయమని స్వామి విశ్వచైతన్యానంద ఉద్బోధించారు. షిర్డీ సాయి తత్వప్ర చార సమితి ఆధ్వర్యంలో జరుగు తున్న గీతా జ్ఞాన యజ్ఞంలో భాగంగా శుక్రవారం రాత్రి స్థానిక వాసవీ కన్య కా పరమేశ్వరి ఆలయంలో ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం జరిగింది. సమితి వ్యవస్థాపకులు విశ్వచైతన్యా నంద స్వామిజీ మాట్లాడుతూ సాయి తత్వం గురించి వివరించారు. అంతకు ముందు మేయర్ స్వరూప జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు. అనంతరం స్వామిజీ నిలువెత్తు సాయినాథుని క్యాలెండ ర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నిర్వాహకులు భాస్కరరావు, దుర్గాప్ర సాద్ రమణ, రాజేంద్ర, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

బీసీ ఆత్మగౌరవ సభకు తరలిరండి



పోస్టర్లను విడుదల చేస్తున్న బీసీ సంఘం నేతలు

అనంతపురం న్యూటౌన్: బీసీల డిమాండ్ల సాధన కోసం చేస్తున్న పోరాటంలో భాగంగా ఈనెల 21న కల్యాణదుర్గంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రమేష్ గౌడ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆ సంఘం కార్యాలయంలో నాయకులతో కలిసి ఆయన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యువజన సంఘం జిల్లా అధ్యక్షులు అనిల్‌కుమార్, నియోజకవర్గ అధ్యక్షు లు వసంత్‌కుమార్, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జోగి రాజేంద్ర, నగర అధ్యక్షులు జశ్వంత్, ఆంజనేయులు, మధు, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిలో తీవ్ర వాగ్వాదం

అనంతపురం న్యూసిటీ: నగరంలోని నాల్గో డివిజన్‌లో జరిగిన జన్మభూమి–మా ఊరు కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ గంపన్న, స్థానిక కార్పొరేటర్(స్వతంత్ర) కోగటం శ్రీదేవి మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ఆద్యంతం ఇరువురు పరస్పర ఆరోపణలతోనే కార్యక్రమం ముగిసింది. పింఛన్, అందరికీ ఇళ్లు, కమ్యూనిటీ హాళ్ల మంజూరులో పారదర్శకత లోపించిందని, ప్రభుత్వ హయాంలో అర్హులకు న్యాయం జరగడం లేదని కార్పొరేటర్ విమర్శించారు. దీనిపై డిప్యూటీ మేయర్ అభ్యంతరం తెలియజేసి ప్రభుత్వంపై అపద్ధపు నిందలు మోపడం సరికాదన్నారు. కార్పొరేటర్ మాట్లాడుతూ అధికార పార్టీ అండదండలున్న వారికి మాత్రమే సంక్షేమ ఫలాలు అందిస్తున్నారన్నారు. జన్మభూమి కమిటీలను న్యాయస్థానం రద్దు చేసిన విషయం తెలియదానని కార్పొరేటర్ వాదించారు. దీంతో కాసేపు అక్కడ ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. అలాగే 28, 35, 46 డివిజన్లలో జన్మభూమి–మా ఊరు కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో కమిషనర్ పీవీవీఎస్ మూర్తి, ఏసీ పగడాల కృష్ణమూర్తి, డిప్యూటీ కమిషనర్ సన్యాసిరావు పాల్గొన్నారు.

మెకానికల్ విభాగంలో మిషన్ ప్రారంభం

అనంతపురం సప్తగిరి సర్కిల్: మెకానికల్ విభాగంలోని అధునాతన మిషన్‌ను జేఎన్‌టీయూ వీసీ శ్రీనివాసకుమార్ శుక్రవారం ప్రారంభించారు. ఆపరేటింగ్ సిస్టమ్స్‌తో పని చేసేటట్లుగా ఈ మిషన్‌ను తయారు చేయడం జరిగిందని ఆయన వివరించారు. మెకానికల్ విభాగం ఆచార్యులు హేమచంద్రారెడ్డి పర్యవేక్షణలో నాగమల్లేశ్వరరావు, పరమేశ్వరరావు దీనిని తయారు చేశారన్నారు. కార్యక్రమంలో రెక్టార్ సుబ్బారావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య, డైరెక్టర్ సత్యనారాయణ, కళాశాల ప్రిన్సిపాల్ ప్రహ్లాదరావు, దుర్గాప్రసాద్, పీఆర్‌ఓ అంకారావు తదితరులు పాల్గొన్నారు.

దోచుకోవడానికే సంక్షేమ పథకాలు

● సీపీఐ జిల్లా కార్యదర్శి డి.జగదీష్ ధ్వజం



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీశ్

అనంతపురం అర్బన్: అధికార పార్టీ నాయకులు దోచుకోవడానికే ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతోందని సీపీఐ జిల్లా కార్యదర్శి డి.జగదీష్ ధ్వజమెత్తారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో నియోజకవర్గం సమావేశం జరిగింది. సి.లింగమయ్య అధ్యక్షత జరిగిన సమావేశంలో జగదీష్ మాట్లాడుతూ నీరు చెట్టు పథకం పేరుతో దాదాపు రూ.1000 కోట్లకు పైగానే నిధులను అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు దండుకున్నారని ఆరోపించారు. సమావేశంలో సహాయ కార్యదర్శులు సి.జాఫర్, పి.నారాయణస్వామి, కార్యదర్శివర్గ సభ్యులు జె.రాజారెడ్డి, సి.మల్లికార్జున, ఎండీ సంజీవప్ప, కార్య వర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

అనంతవెంకటరెడ్డికి ఘన నివాళి



అనంత వెంకటరెడ్డి విగ్రహం వద్ద నివాళు లర్పిస్తున్న లింగాల శివశంకరరెడ్డి

అనంతపురం అగ్రికల్చర్: జిల్లా సమగ్రాభివృద్ధి కోసం జీవితాంతం పనిచేసిన వ్యక్తుల్లో 'అనంత వెంకటరెడ్డి' ఒక్కరని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) చైర్మన్ లింగాల శివశంకరరెడ్డి కొనియాడారు. అనంత వెంకటరెడ్డి 18వ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక ప్రభుత్వాసుపత్రి ఎదుట ఉన్న విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన ఆశయ సాధన కోసం పనిచేస్తున్న తనయుడు అనంత వెంకటరామిరెడ్డికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. లింగాల వెంట డీసీసీబీ ప్రొఫెషనల్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి ఉన్నారు.

జీసీ రామన్న చౌదరికి నివాళులు

అలాగే శుక్రవారం మృతి చెందిన డీసీసీబీ మాజీ అధ్యక్షుడు జీసీ రామన్న చౌదరికి సంతాపం తెలియజేశారు. శుక్రవారం స్థానిక డీసీసీబీ కార్యాలయంలో ఉన్న ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో డీసీసీబీ ఉపాధ్యక్షుడు ఆనందరంగారెడ్డి, సీఈఓ కె.విజయచంద్రారెడ్డి, డీజీఎంలు సుఖదేవబాబు, రామ్‌ప్రసాద్, అనంతపద్మనాభం, రమణారెడ్డి తదితరులున్నారు.

సర్వజనాస్పత్రిలో అన్నదానం



అన్నదానం చేస్తున్న నదీం అహ్మద్, రాగే పరుశురాం తదితరులు

అనంతపురం న్యూసిటీ: మాజీ ఎంపీ అనంత వెంకటరెడ్డి వర్ధంతి సందర్భంగా వైఎస్సార్ విద్యార్థి విభాగం నగరాధ్యక్షులు కేవీ మారుతీప్రకాష్ ఆధ్వర్యంలో శుక్రవారం సర్వజనాస్పత్రి ఆవరణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ అనంతపురం నియోజకవర్గ సమన్వయకర్త నదీం అహ్మద్, మాజీ మేయర్ రాగే పరుశురాం మాట్లాడుతూ మాజీ ఎంపీ అనంత వెంకటరెడ్డి ఆదర్శప్రాయులన్నారు. ఆయన వర్ధంతి రోజున రోగులు, వారి సహాయకులకు అన్న వితరణ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నగరాధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి, నాయకులు మీసాల రంగన్న, బండి శ్రీకాంత్, కృష్ణవేణి, ఎస్కేయూ అధ్యక్షులు భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ధరలకు అనుగుణంగా బడ్జెట్ పెంచాలి

● డీటీఎఫ్‌కు సంఘం నాయకులు వినతి

అనంతపురం అర్బన్: పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన పథకానికి బడ్జెట్ పెంచాలని డీఈఓ జనార్ధనాచార్యులకు ఏపీ మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం నాయకులు విన్నవించారు. డిమాండ్ల పరిష్కారానికి ఈ నెల 23న మధ్యాహ్న భోజన పథకం కార్మికులందరూ సమ్మెలోకి వెళ్తున్నామని తెలిపారు. గురువారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈఓని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.నాగమణి, ఇతర నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు.

‘చుక్కలనే పూవులతో పెద్ద చెట్టులాగా కనిపిస్తోంది ఆకాశం’



గంగనపల్లె వెంకటరమణ
స్కూల్ అసిస్టెంట్ (తెలుగు),
జెడ్‌పీహెచ్‌ఎస్, పి.వి.జి. పల్లె,
పుల్లంపేట, వైఎస్ఆర్ కడప జిల్లా

4. వెన్నెల

సామర్థ్యం: 1. అవగాహన- ప్రతిస్పందన

♦ కింది పద్యాలకు ప్రతిపదార్థాలు రాయండి. *4 మార్కులు*

సూచనలు:

1. అన్వయక్రమాన్ని పాటిస్తూ, క్రియా పదంతో ముగించినందుకు 1 మార్కు.
2. అన్ని పదాలకు సరైన అర్థాలు రాసినందుకు (సంధి పదాలను విడదీసి రాయాలి) 3 మార్కులు.

**1. సురుచిర తారకా కుసుమ శోభి నభోంగణభూమిc గాలమ
న్గరువపు సూత్రధారి జతనంబున దిక్పతికోటి ముందటన్
సరసముగా నటింపcగ నిశాసతి కెత్తిన క్రొత్తతోcపుc బెం
దెర యన నొప్పె సాంధ్య నవదీధితి పశ్చిమ దిక్తటంబునన్**

ప్రతిపదార్థం:

సురుచిర = చాలా అందమైన
తారకా = చుక్కలనే; కుసుమ = పూల చేత
శోభి = అలంకరించిన
నభః + అంగణ భూమిన్ = ఆకాశమనే రంగస్థలం (వేదిక)పై
కాలము + అన్ = కాలమనే
గరువపు = గొప్ప;
సూత్రధారి = సూత్రధారి (దర్శకుడు)
జతనంబున = ప్రయత్న పూర్వకంగా
దిక్పతి కోటి = దిక్పాలకుల సమూహం
ముందటన్ = ముందు (ఎదుట)
సరసముగా = చక్కగా (యుక్తంగా)
నటింపగ = నాట్యం చేయడానికి సిద్ధపడిన
నిశాసతికి = రాత్రి అనే స్త్రీకి
ఎత్తిన = నిలిపిన (పట్టిన)
క్రొత్త = కొత్తదైన; తోcపున్ = ఎర్రని
పెన్ + తెర = పెద్ద తెర; అనన్ = అన్నట్లుగా
పశ్చిమ దిక్ + తటంబునన్ = పడమటి తీరంలోని (పడమటి దిక్కున)
సాంధ్య = సంధ్యకు సంబంధించిన (సంధ్యాకాలపు)
నవ దీధితి = కొత్త వెలుగు
ఒప్పెన్ = ప్రకాశించింది

♦ **కింది పద్యాలను పాదభంగం లేకుండా పూరించి, భావాలను రాయండి.** *4 మార్కులు*

సూచనలు:

1. పాదభంగం లేకుండా పద్యాన్ని పూరించినందుకు (4 × ½) 2 మార్కులు.
2. సరైన భావం రాసినందుకు 2 మార్కులు మొత్తం.

1. ‘దెసలను కొమ్మ లొయ్య .... సముత్సుకాకృతిన్’ అనే పద్యాన్ని పూరించి, భావాన్ని రాయండి.

పద్యం:

**దెసలను కొమ్మ లొయ్య నతిదీర్ఘములైన కరంబులన్ బ్రియం
బెసcగcగ నూcది నిక్కి రజనీశ్వరుc డున్నతలీలc బేర్చు నా
కస మను పేరి భూరుహము కాంత నిరంతర తారకా లస
త్కుసుమ చయంబు గోయుటకొకో యనc బ్రాcకె
సముత్సుకాకృతిన్**

భావం: దిక్కులనే కొమ్మలతో, ప్రకాశించే చుక్కలనే పూవులతో పెద్ద చెట్టులాగా కనిపిస్తోంది ఆకాశం. తన పొడవైన చేతులతో ఆ పూవులను అందుకునేందుకా అన్నట్లు చంద్రుడు మిక్కిలి ఉత్సాహంతో విజృంభించాడని ఎర్రన వర్ణించాడు.

సామర్థ్యం : 2. వ్యక్తీకరణ (స్వీయ రచన)

♦ లఘు సమాధాన ప్రశ్నలు. *2 మార్కులు*

1. **వెన్నెల పాఠ్యాంశాన్ని రచించిన కవి గురించి రాయండి.**

కవి: ఎర్రా ప్రెగ్గడ (ఎర్రన) **కాలం:** 14వ శతాబ్దం
రచనలు: భారతంలో అరణ్య పర్వ శేషం, హరివంశం, నృసింహపురాణం,రామాయణం మొదలైనవి.
బిరుదులు: శంభుదాసుడు, ప్రబంధ పరమేశ్వరుడు
శైలి: ఎర్రన రచనలో వర్ణనలు అధికంగా ఉంటాయి. తరువాతి కాలంలోని కవుల వర్ణనకు ఎర్రన వర్ణనలే ప్రేరణనిచ్చాయి.
ఇతర విషయాలు: కవిత్రయంలో మూడవవాడు ఎర్రన. ఈయన గురువు శంకరస్వామి. తల్లిదండ్రులు పోతమాంబిక, సూరనార్యులు. ఎర్రన అద్దంకిని రాజధానిగా చేసుకొని పాలించిన ప్రోలయ వేమారెడ్డి ఆస్థాన కవి.

2. వెన్నెల పాఠ్యాంశ నేపథ్యాన్ని రాయండి.

హిరణ్యకశిపుడు వనవిహారం చేసిన సందర్భంలో వసంత రుతువును, సాయం సమయాన్ని, చంద్రోదయాన్ని ఎర్రన వర్ణించాడు. రోజంతా తీవ్రమైన ఎండను ప్రసరింపజేసిన సూర్యుడు ఇంకా ఉష్ణతాపాన్ని పెంచితే అసుర నాయకుడైన హిరణ్యకశిపుడు సహింపడేమో అన్నట్లు నెమ్మదిగా పక్కకు తొలగిపోయాడు. ఆ తర్వాత ప్రకృతిలో వచ్చిన మార్పులను వర్ణించడమే ఈ పాఠ్యాంశ నేపథ్యం.

3. కావ్య ప్రక్రియను గురించి రాయండి.

ఎర్రన రచించిన ‘వెన్నెల’ పాఠ్యాంశం కావ్య ప్రక్రియకు చెందింది. ప్రాచీన తెలుగు సాహిత్య ప్రక్రియల్లో కావ్య ప్రక్రియ ఒకటి. ఇందులో వర్ణనలు ఎక్కువగా ఉంటాయి. కావ్యాల్లో శృంగార, భక్తి, వీర రసాలకు, కథాకథనానికి ప్రాధాన్యం ఉంటుంది. నృసింహ పురాణం, హరివంశం మొదలైనవి ఎర్రన కావ్యాలు.

4. వెన్నెలను వర్ణించడానికి కవి ఏయే అంశాలను ఎన్నుకున్నాడో తెల్పండి.

కవిత్రయంలో మూడవ వాడు ఎర్రన. ఈయన తన నృసింహపురాణంలో వెన్నెలను ఎంతో రమణీయంగా వర్ణించాడు. వెన్నెల తెల్లగా ఉంటుంది. కాబట్టి ధవళ వర్ణాన్ని సూచించే పాలసముద్రం, ప్రకాశిస్తున్న చంద్ర బింబం, సరస్సులో విచ్చుకున్న కలువపూలు, చంద్ర కాంత శిలలు, అందమైన స్త్రీల చిరునవ్వుల కాంతి అనే అంశాలను ఎన్నుకొని కవి వెన్నెలను వర్ణించాడు.

5. ‘కాటుక గ్రుక్కినట్టి కరవటంబన జగదండఖండ మమరె’ ఈ మాటలు కవి ఏ సందర్భంలో పేర్కొన్నాడో వివరించండి.

సాయం సంధ్యా సమయంలో ఆకాశంలో దట్టంగా వ్యాపించిన చీకటిని వర్ణిస్తున్న సందర్భంలో కవి ఎర్రన పలికిన మాటలివి. అధికమైన చీకటి కారణంగా కంటికి ఏమీ కనిపించడం లేదు. ఇది ఎట్లా ఉందంటే దిక్కులు, ఆకాశం, భూమి ఒకదానిలో ఒకటి కలిసిపోయి, బాగా కాటుక నింపిన భరిణె (కరవటంబు) లాగా విశ్వమంతా నల్లగా ఉందని కవి పేర్కొన్నాడు. కవి ఊహ నిజంగా అద్భుతం.

♦ **మరికొన్ని మాదిరి ప్రశ్నలు**

6. పున్నమి నాటి చంద్రబింబాన్ని చూస్తే చంద్రుడిలో ఏమేమి ఉన్నట్లుగా మీరు అనుభూతి చెందుతారు?

7. పౌర్ణమి నాటి కలువలను చూస్తుంటే మీకు కలిగే ఆనందం ఎలా ఉంటుందో ఊహించి రాయండి.

8. వెన్నెలను చూసిన కలువలు ఎలా ప్రతిస్పందించాయో మీ పాఠం ఆధారంగా రాయండి.

9. చంద్రుడు తన వెన్నెలతో ప్రపంచానికి ఆహ్లాదాన్ని ఎలా కలిగించాడని ఎర్రన వర్ణించాడు?

♦ **మాదిరి వ్యాసరూప సమాధాన ప్రశ్నలు. 5 మార్కులు**

1. వెన్నెల పాఠ్యభాగ సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి. (లేదా)



2. వెన్నెల విస్తరించిన విధానాన్ని మీ సొంతమాటల్లో రాయండి. (లేదా)

3. రాత్రి అనే ఆలోచన రానీయక, చీకటి అనే పేరును విననీయక ఆనంద తరంగంలా విస్తరించిన వెన్నెల విజృంభణను మీ సొంతమాటల్లో రాయండి.

సామర్థ్యం : 3. భాషాంశాలు (పద జాలం)

♦ **కింది పదాలను సొంతమాటల్లో ఉపయోగించి రాయండి.**

1. స్మిత కాంతి = చిరునవ్వుల వెలుగు
ఇంటికి వచ్చిన అతిథులను స్మితకాంతితో పలకరించాలి.
2. దివి = ఆకాశం
సూర్యచంద్రులు దివిలో ప్రయాణిస్తారు.
3. మిక్కుటం = ఎక్కువ
పెద్దనోట్ల రద్దు కారణంగా పేద ప్రజలు మిక్కుటంగా బాధలు పడ్డారు.
4. రజనీకర బింబం = చంద్ర బింబం
పౌర్ణమి నాటి రజనీకరబింబం ఎంతో ఆనందాన్నిస్తుంది.

నానార్థాలు

1. వెల్లి = ప్రవాహం, పరంపర, పాలవెల్లి
2. కుండలి = పాము, నెమలి, వరుణుడు
3. నిట్టవొడుచు = ఉప్పొంగు, విజృంభించు, రోమాంచితమగు

పర్యాయ పదాలు

1. చాడ్పు = విధం, భంగి, రీతి, తీరు
2. వెల్లి = ప్రవాహం, వెల్లువ
3. కైరవం = కలువ, కల్హారం, కుముదం, ఇందీవరం
4. కౌముది = వెన్నెల, చంద్రిక, జ్యోత్స్న
5. చంద్రుడు = ఇందుడు, శశాంకుడు, నిశాకరుడు
6. తమస్సు/తమం= చీకటి, ఆంధ్యం, అంధకారం, ఇరులు

ప్రకృతులు-వికృతులు

1. సంధ్య – సంజ; 2. దిశ – దెస
3. ధర్మము – దమ్మము 4. రాత్రి – రాతిరి
5. నిశ – నిసి 6. గౌరవము – గారవము
7. యత్నము–జతనము 8. చంద్రుడు–చందురుడు

వ్యాకరణాంశాలు

♦ **కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి**

1. రజనీశ్వరుడు = రజని + ఈశ్వరుడు –సవర్ణదీర్ఘ సంధి
2. చంద్రికాంబోధి = చంద్రిక + అంబోధి –సవర్ణదీర్ఘ సంధి
3. సముత్సుకాకృతిన్ = సముత్సుక + ఆకృతిన్ –సవర్ణదీర్ఘ సంధి
4. దివసేంద్రుడు = దివస + ఇంద్రుడు –గుణ సంధి
5. కాంతోపలంబులు = కాంత + ఉపలంబులు –గుణ సంధి
6. తలమెక్కి = తలము + ఎక్కి –ఉత్వ సంధి
7. చంద్రుడుదయించె = చంద్రుడు + ఉదయించె –ఉత్వ సంధి
8. ఖండమమరె = ఖండము + అమరె –ఉత్వ సంధి
9. దీర్ఘములైన = దీర్ఘములు + ఐన –ఉత్వ సంధి
10. ధీరంబైన = దీరంబు + ఐన –ఉత్వ సంధి
11. అత్యంత = అతి + అంత –యణాదేశ సంధి
12. వంటాముదము = వంట +ఆముదము –అత్వ సంధి
13. ఏమనిరి = ఏమి + అనిరి –ఇత్వ సంధి
14. అవ్విధంబున = ఆ + విధంబున –త్రిక సంధి
15. చనదొరు = చనదు + ఒరు –ఉత్వ సంధి

♦ **కింది పదాలకు విగ్రహ వాక్యాలు రాసి, సమాసాలను పేర్కొనండి.**

1. నలుదెసలు = నాలుగు సంఖ్య గల దెసలు –ద్విగు సమాసము
2. సూర్యచంద్రులు= సూర్యుడునూ, చంద్రుడునూ –ద్వంద్వ సమాసము

♦ **కింది పద్యపాదాల్లోని అలంకారాన్ని గుర్తించండి. లక్షణ సమన్వయం చేయండి.**

అభినుతేందు చంద్రికాంబోధి యఖిలంబు నీట
నిట్టలముగ నిట్టవొడిచె.
– ఇందులో రూపకాలంకారం ఉంది.

ఇక్కడ వెన్నెల (చంద్రిక) అనే సముద్రము (అంబుధి) నుంచి చంద్రుడు (అభినుత + ఇందు) నిండుగా (నిట్టలముగా) ఆవిర్భవించాడు (నిట్టవొడిచె) అని చెప్పడం జరిగింది. ఉపమేయమైన వెన్నెలకు ఉపమానమైన సముద్రానికి అభేదం చెప్పబడింది. కాబట్టి ఇది రూపకాలంకారం.

పద్యాలు – లక్షణాలు

♦ **తేటగీతి:**

1. ఇది ఉపజాతి పద్యం. నాలుగు పాదాలు ఉంటాయి
2. ప్రతిపాదంలో ఒక సూర్యగణం, రెండు ఇంద్ర గణాలు, మరలా రెండు సూర్య గణాలు వస్తాయి. (సూర్యుడొక్కరుండు, సురరాజులిద్దరు, దినకర ద్వయంబు తేటగీతి)
3. ప్రతిపాదంలో ఒకటో అక్షరానికి నాలుగో గణ మొదటి అక్షరానికి యతి చెల్లుతుంది.
4. ప్రాస నియమం ఉండదు.

♦ **ఆటవెలది:**

1. ఇది ఉపజాతి పద్యం. నాలుగు పాదాలు ఉంటాయి
2. ఒకటి, మూడు పాదాల్లో వరసగా మూడు సూర్య గణాలు, రెండు ఇంద్ర గణాలు ఉంటాయి.
3. రెండు, నాలుగు పాదాల్లో ఐదు సూర్యగణాలే ఉంటాయి. (ఇన గణ త్రయంబు, ఇంద్ర ద్వయంబు హంస పంచకంబు ఆటవెలది)
4. ప్రతి పాదంలో ఒకటో అక్షరానికి నాలుగో గణ మొదటి అక్షరానికి యతి చెల్లుతుంది. యతి లేని చోట ప్రాస యతి ఉంటుంది.
5. ప్రాస నియమం ఉండదు.

అనంతపురం | శనివారం | జనవరి | 6 | 2018 సాక్షి

‘నాదేశం నశించే పరిస్థితుల్లో నేను జన్మించాను’



మగ్గం వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.



పోటీ పరీక్షల ప్రత్యేకం
వరల్డ్ హిస్టరీ

మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో ‘అక్షరాజ్య కూటమి’లోని దేశాలేవి?
1) నార్వే, స్వీడన్, డెన్మార్క్
2) ఇటలీ, జర్మనీ, జపాన్
3) అమెరికా, చైనా, స్పెయిన్
4) రష్యా, ఫ్రాన్స్, బ్రిటన్

2. ‘కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా’ తొలి సమావేశం ఎక్కడ జరిగింది?
1) బీజింగ్ 2) నాన్‌కింగ్
3) షాంఘై 4) పెకింగ్

3. ఇటలీ ఏకీకరణోద్యమంలో కీలక పాత్ర పోషించిన గారీబాల్డీ ఎక్కడ జన్మించాడు?
1) నైస్ 2) టస్కనీ
3) సార్డీనియా 4) వెనిస్

4. ముస్తాఫ కెమాల్ పాషాకు ఉన్న బిరుదు అయిన ‘కెమాల్’ అంటే?
1) వేగు చుక్క 2) పరిపూర్ణుడు
3) రక్షకుడు 4) విమోచకుడు

5. కింది వాటిలో సరైన జత ఏది?
1) హిట్లర్ ఆత్మహత్య -1945
2) ఐక్యరాజ్య సమితి సచివాలయం – న్యూయార్క్
3) ఉదయించే సూర్యుడి భూమి – జపాన్
4) పైవన్నీ సరైనవే

6. అడాల్ఫ్ హిట్లర్ ఎవరి తత్వ సిద్ధాంతాలకు ప్రభావితుడయ్యాడు?
1) హిడెన్‌బర్గ్ 2) ముత్సుహిటో
3) జోసెఫ్ గోబెల్స్ 4) నీషే

7. కింది వాటిలో నల్లమందు యుద్ధాలు ఏయే దేశాల మధ్య జరిగాయి?
1) చైనా – బ్రిటన్
2) జర్మనీ – ఆస్ట్రియా
3) జపాన్ – అమెరికా
4) ఫ్రాన్స్ – ఇటలీ

8. ‘చైనా జాతి పిత’ అని ఎవరిని పిలిచారు?
1) సన్ యెట్ సేన్ 2) చౌ ఎన్ లై
3) చూటే 4) మావో సే టుంగ్

9. రెండో విక్టర్ ఇమ్మాన్యుయేల్ ఏ ప్రాంత పాలకుడిగా కీర్తిగాంచి నిజాయితీపరుడైన రాజుగా ప్రసిద్ధి చెందాడు?
1) సార్డీనియా 2) ఫ్లారెన్స్
3) వెనిస్ 4) సెవాయ్

10. ‘నల్లచేయి’ అనే గుర్తు ఉన్న ‘నరోరా ఒబ్రానా సంస్థ’ ఏ దేశ విప్లవ సంస్థ?
1) బోస్నియా 2) సెర్బియా
3) ఆస్ట్రియా 4) మొరాకో

11. కౌంట్ కవూర్ స్థాపించిన పత్రిక ఏది?
1) పీపుల్స్ అబ్జర్వర్
2) ఇల్ రిసార్జిమెంటో
3) ఇస్క్రా 4) అవంతి

12. ‘మతం లేని రాజ్యం దిక్సూచి లేని నౌక లాంటిది’ అని అన్నదెవరు?
1) మెటర్నిక్ 2) ఆటోవాన్ బిస్మార్క్
3) మొదటి విలియం
4) నెపోలియన్ బోనాపార్టే

13. ఆస్ట్రియా యువరాజు ‘ఆర్చ్‌డ్యూక్ ఫెర్డినాండ్’ను ఎక్కడ హత్య చేశారు?
1) సరాజెవో 2) వార్సా
3) బెర్న్ 4) జెనీవా

14. ఫ్రాన్స్ చక్రవర్తి నెపోలియన్ బోనా పార్టే ‘కంకార్డేట్’ అనే మత ఒప్పందం ఎవరితో చేసుకున్నాడు?
1) పోప్ 10వ లియో
2) పోప్ 6వ అలెగ్జాండర్
3) పోప్ 7వ ఫయిస్
4) పోప్ 5వ ఫయిస్

15. వర్సయిల్స్ సంధి సమావేశంలో పాల్గొన్న ఇటలీ ప్రధాన మంత్రి ఎవరు?
1) ఆర్లాండో 2) జార్జ్ క్లైమెన్సో
3) లాయిడ్ జార్జ్ 4) ఉడ్రో విల్సన్

16. ‘యుద్ధం ప్రష్యన్‌ల జాతీయ పరిశ్రమ’ అని అన్నదెవరు?
1) డాంటన్ 2) మిరాబూ
3) రాబిస్పియర్ 4) లఫాయితే

17. కింది వాటిలో జోసెఫ్ మాజినీ స్థాపించిన సంస్థ?
1) ఎర్ర చొక్కాల దళం
2) నల్ల చొక్కాల దళం
3) తుంగ్ మెంగ్ హుయి విప్లవ సంస్థ
4) యంగ్ ఇటలీ సంస్థ

18. జపాన్‌లో ‘షింటో’ ప్రాచీన మతం. ‘షింటో’ అంటే?
1) విప్లవ భూమి 2) పవిత్ర భూమి
3) దేవతల మార్గం
4) దైవ శాపగ్రస్థ దేశం

19. నెపోలియన్ బోనా పార్టే ఏ తేదీన జన్మించాడు?
1) 1769 ఆగస్టు 15
2) 1779 జనవరి 26
3) 1789 మార్చి 19
4) 1766 అక్టోబర్ 14

20. ‘ఆసియా ఆసియావాసులకే’ అనే నినాదం ఏ దేశానిది?
1) జపాన్ 2) చైనా
3) భారత్ 4) శ్రీలంక

21. నెపోలియన్ బోనాపార్టేకి సంబంధించి కింది వాటిలో సరైంది?
1) 1804లో ఫ్రాన్స్ చక్రవర్తిగా అధికారం చేపట్టాడు
2) రెండో జస్టీయన్‌గా కీర్తి పొందాడు
3) 1815లో వాటర్లూ యుద్ధం చేశాడు
4) పైవన్నీ సరైనవే

22. వ్యాపార నిమిత్తం చైనాలో అడుగుపెట్టిన తొలి ఐరోపావాసులు ఎవరు?
1) బ్రిటిషర్లు 2) ఫ్రెంచ్‌వారు
3) పోర్చుగీస్‌వారు 4) డచ్చివారు

23. నెపోలియన్ బోనాపార్టే ‘భూఖండ విధానం’ ఏ దేశానికి వ్యతిరేకంగా చేపట్టాడు?
1) ప్రష్యా 2) ఇంగ్లండ్
3) రష్యా 3) ఆస్ట్రియా

24. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో 21 డిమాండ్‌ల పత్రాన్ని జపాన్ ఏ దేశానికి పంపింది?
1) ఇంగ్లండ్ 2) రష్యా
3) ఫ్రాన్స్ 4) చైనా

25. టర్కీ.. నానాజాతి సమితిలో ఎప్పుడు సభ్యత్వం పొందింది?
1) 1932 2) 1934
3) 1936 4) 1938

26. ‘బ్లడ్ అండ్ ఐరన్’ పాలసీ సృష్టికర్త ఎవరు?
1) జోసెఫ్ మాజినీ
2) డాక్టర్ సన్‌యేట్‌సేన్
3) ఆటోవాన్ బిస్మార్క్
4) మూడో నెపోలియన్

27. ‘స్త్రీ సంపూర్ణ వ్యక్తిత్వానికి మాతృత్వం ఎలాంటిదో, సంపూర్ణ వికాసానికి యుద్ధం అలాంటిది’ అని అన్నదెవరు?
1) లెనిన్ 2) స్టాలిన్
3) అడాల్ఫ్ హిట్లర్
4) బెనిటో ముస్సోలినీ

28. నానాజాతి సమితి సచివాలయం కేంద్ర కార్యాలయం ఎక్కడ ఉంది?
1) జెనీవా 2) న్యూయార్క్
3) బెర్లిన్ 4) మాస్కో

29. అడాల్ఫ్ హిట్లర్ స్థాపించిన ‘రహస్య పోలీస్ దళం’ ఏది?
1) రీచ్‌స్టాగ్ 2) థర్డ్ సెక్షన్
3) గెస్టాపో 4) ఆగ్‌పూ

30. నానాజాతి సమితిని ఎప్పుడు స్థాపించారు?
1) 1918 2) 1920
3) 1922 4) 1924

31. ‘ప్రాచ్య విజ్ఞాన కోశం’ అని ఏ దేశాన్ని పిలుస్తారు?
1) శ్రీలంక 2) జపాన్
3) చైనా 4) బర్మా

32. కింది వాటిలో అడాల్ఫ్ హిట్లర్ రాసిన గ్రంథం ఏది?
1) ఏప్రిల్ థీసిస్ 2) మీన్‌కాంప్
3) ద స్టడీ ఆఫ్ ఫిజికల్ కల్చర్
4) దాస్ కాపిటల్

33. బెనిటో ముస్సోలిని.. ఫాసిస్ట్ పార్టీని ఎక్కడ స్థాపించాడు?
1) వెనిస్ 2) మిలాన్
3) ఫ్లారెన్స్ 4) రోమ్

34. ‘కార్బోనరీ’ అంటే?
1) సంగీత బృందం 2) గ్రామీణ రైతులు
3) బొగ్గును కాల్చేవారు
4) యుద్ధ ఖైదీలు

35. ‘టర్కీ టర్కులకే’ అనే నినాదం ఇచ్చిందెవరు?
1) ఇస్మత్ ఇనోను
2) ముస్తాఫ కెమాల్ పాషా
3) అలీ ఫతేహ ఒక్యార్
4) జెనిటో జౌరజ్

36. ఐరోపా ఖండంలో వియన్నా కాంగ్రెస్ సమావేశం ఎప్పుడు జరిగింది?
1) 1815 2) 1817
3) 1819 4) 1821

37. కింది వాటిలో సరైన జత ఏది?
1) ఫ్యూరర్ – అడాల్ఫ్ హిట్లర్
2) ఇల్‌డ్యూస్ – బెనిటో ముస్సోలిని
3) అటాటర్క్ – ముస్తాఫా కెమాల్ పాషా
4) పైవన్నీ సరైనవే

38. పెరల్ హార్బర్ సంఘటన ఏ తేదీన జరిగింది?
1) 1941 డిసెంబర్ 7
2) 1942 డిసెంబర్ 17
3) 1943 ఆగస్టు 16
4) 1944 మార్చి 19

39. ఫాసిస్ట్ పార్టీ చిహ్నాలు ఏవి?
1) సూర్యుడు, నాగలి
2) స్వస్తిక్, నక్షత్రం 3) పావురం, పులి
4) పుల్లల మోపు, గొడ్డలి

40. ‘ఇటలీ జాతీయోద్యమానికి ఆత్మ’ అని ఎవరిని పేర్కొంటారు?
1) మాజినీ 2) గారీబాల్డీ
3) కౌంట్‌కవూర్ 4) విన్సెంట్ జియోబర్టీ

41. చైనాలో ‘బాక్సర్ తిరుగుబాటు’ ఎప్పుడు జరిగింది?
1) 1900 2) 1902
3) 1904 4) 1906

42. కింది వాటిలో సరైన జత ఏది?
1) సమురాయ్ – సైన్యాధికార వర్గం (జపాన్)
2) మంచూ – చైనాను పాలించిన చివరి రాజవంశం
3) 20వ శతాబ్దపు కన్ఫ్యూషియస్ – సన్‌యెట్‌సేన్
4) పైవన్నీ సరైనవే

43. అడాల్ఫ్ హిట్లర్ తన ఆర్థికమంత్రిగా ఎవరిని నియమించాడు?
1) లియోపాల్డ్ 2) బెనెడెట్టి
3) షాట్ 4) వాన్‌రూన్

44. ‘మెయిజీ’ అంటే?
1) విజ్ఞతతో వ్యవహరించడం
2) నియంతృత్వ పాలన
3) పెద్ద భూస్వామ్య వర్గం
4) దైవలోక చక్రవర్తి

45. చౌఎన్‌లై ప్రధానిగా ‘ప్రజా రిపబ్లిక్’ ఏ దేశంలో ఏర్పడింది?
1) జపాన్ 2) చైనా
3) ఆస్ట్రియా 4) ప్రష్యా

46. ఆటోవాన్ బిస్మార్క్ ప్రష్యా చాన్స్‌లర్‌గా ఎప్పుడు పదవీ బాధ్యతలు చేపట్టాడు?
1) 1862 2) 1864
3) 1866 4) 1868

47. ‘నాదేశం నశించే పరిస్థితుల్లో నేను జన్మించాను’ అని అన్నదెవరు?
1) మొదటి విలియం
2) 16వ లూయి 3) ముత్సుహిటో
4) నెపోలియన్ బోనాపార్టే

48. ఫ్రాంక్‌ఫర్ట్ సంధి(1871) ఏయే దేశాల మధ్య జరిగింది?
1) ఫ్రాన్స్, ప్రష్యా 2) ప్రష్యా, డెన్మార్క్
3) డెన్మార్క్, ఆస్ట్రియా
4) ఫ్రాన్స్, ఆస్ట్రియా

49. ‘ఐరోపా జబ్బు మనిషి’ అని ఏ దేశానికి పేరు ఉంది?
1) జర్మనీ 2) టర్కీ
3) ఇంగ్లండ్ 4) ఫ్రాన్స్

50. నెపోలియన్ బోనాపార్టే.. ప్రెస్‌బర్గ్ సంధి ఏ దేశంతో చేసుకున్నాడు?
1) పోలాండ్ 2) డెన్మార్క్
3) రష్యా 4) ఆస్ట్రియా

51. మొదటి ప్రపంచ యుద్ధం జరిగిన కాలం?
1) 1914-1918 2) 1915-1918
3) 1914-1917 4) 1914-1924

52. ‘బ్యాటిల్ ఆఫ్ నేషన్స్’ అని ఏ యుద్ధానికి పేరు?
1) లీప్‌జిగ్ యుద్ధం 2) వాటర్లూ యుద్ధం
3) జీనా యుద్ధం 4) ఆస్టర్లిట్జ్ యుద్ధం

53. ‘పొడెస్టాస్’ అనే ప్రభుత్వ ఉద్యోగుల పాలనలో స్థానిక స్వపరిపాలనా సంస్థలు ఏ దేశంలో పనిచేశాయి?
1) జర్మనీ 2) ఇటలీ
3) ఆస్ట్రియా 4) రష్యా

54. ముస్తాఫ కెమాల్ పాషా మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో ఏ ప్రాంతంలో బ్రిటన్ దాడిని తిప్పికొట్టాడు?
1) కైరో 2) అంకారా
3) గాల్లిపోలి 4) టోక్యో

55. నెపోలియన్ బోనా పార్టే.. స్పెయిన్ పాలకుడిగా నియమించిన అతని సోదరుడు ఎవరు?
1) జెరోమ్ 2) టాలీరాండ్
3) ఆర్థర్ వెల్లస్లీ 4) జోసెఫ్

56. రష్యాలో ట్రాట్‌స్కీ, ఆయన అనుచరులు శత్రు సైన్యాలను ఏమని పిలిచేవారు?
1) తెల్ల సైన్యం 2) పచ్చ సైన్యం
3) నీలి సైన్యం 4) ఎర్ర సైన్యం

57. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో భారత్‌లో ఏ స్వాతంత్ర్యోద్యమం కీర్తిగాంచింది?
1) శాసనోల్లంఘనోద్యమం
2) సహాయ నిరాకరణోద్యమం
3) సైమన్ కమిషన్ వ్యతిరేక ఉద్యమం
4) క్విట్ ఇండియా ఉద్యమం

58. చైనాను పాలించిన మంచూ రాజవంశ ఆఖరి చక్రవర్తి ఎవరు?
1) పూయీ 2) షియోవాంగ్టీ
3) యువాన్ 4) ముత్సుహిటో

59. జపాన్‌ను తన ఆధీనంలోకి తెచ్చుకుని, (1945) మిత్ర రాజ్యాల సైన్యానికి నాయకత్వం వహించింది ఎవరు?
1) జార్జి వాషింగ్టన్ 2) ట్రూమన్
3) జనరల్ మెకార్థర్
4) ఐసన్ హోవర్

సమాధానాలు

1) 2	2) 3	3) 1	4) 2	5) 4
6) 4	7) 1	8) 1	9) 1	10) 2
11) 2	12) 4	13) 1	14) 3	15) 1
16) 2	17) 4	18) 3	19) 1	20) 1
21) 4	22) 3	23) 2	24) 4	25) 1
26) 3	27) 4	28) 1	29) 3	30) 2
31) 3	32) 2	33) 2	34) 3	35) 2
36) 1	37) 4	38) 1	39) 4	40) 1
41) 1	42) 4	43) 3	44) 1	45) 2
46) 1	47) 4	48) 1	49) 2	50) 4
51) 1	52) 1	53) 2	54) 3	55) 4
56) 1	57) 4	58) 1	59) 3	

నాన్నా చెప్పవా

బుల్లెట్ ప్రూఫ్ రహస్యం ఏమిటి?



బుల్లెట్ ప్రూఫ్ గుండా బుల్లెట్ దూసుకుపోకుండా ఒక రకమైన ప్లాస్టిక్ నిరోధిస్తుంది. దానిని లామినేట్ అంటారు. మొదట గాజు, ఆ తరువాత ప్లాస్టిక్, మళ్ళీ గాజు ఇలా బుల్లెట్ ప్రూఫ్ అమరిక ఉంటుంది. ఇది మామూలు అద్దం కంటే మందంగా ఉంటుంది. ఇందులో మధ్యలో వాడే లామినేట్ ప్లాస్టిక్ పాలీ కార్బనేట్ పదార్థం. ఇది చాలా దృఢమైనదే కాక పారదర్శకంగానూ ఉంటుంది. కవచం వంటి ఈ బుల్లెట్ ప్రూఫ్ గుండా బుల్లెట్ (తూటా) దూసుకు రాలేదు. మొదటి పొర అయిన గాజు లోంచి చొచ్చుకుపోయినా ఆ తర్వాత పొర అయిన పాలీ కార్బనేట్ లామినేట్ బుల్లెట్‌కు గల దూసుకుపోయే శక్తిని అడ్డుకుంటుంది. దీంతో బుల్లెట్ లోనికి చొచ్చుకు పోలేదు.

గాలితో పని లేని జీవులున్నాయా?



ఉన్నాయనే అంటున్నారు పరిశోధకులు. మధ్యధరా సముద్ర గర్భంలో ఏ మాత్రమూ ప్రాణ వాయువు జాడ లేని ప్రాంతంలో కొత్త జీవరాశిని పరిశోధకులు కనుగొన్నట్టు సైన్సు డైలీ ప్రకటించింది. చుట్టూ విషపూరిత సల్ఫైడ్‌లు కలిగిన వాతావరణంలో సముద్రగర్భంలో ఉన్న ఆ జీవులను లోరిసీఫెరా వర్గంలో చేర్చారు. ఈ జీవుల్లో జీవక్రియలు బాగానే సాగుతున్నాయని, అంతే కాకుండా ఏ మాత్రమూ ప్రాణ వాయువు లేని ప్రాంతంలో పునరుత్పత్తి ప్రక్రియ కూడా ఈ జీవుల్లో సజావుగా సాగుతోందని గుర్తించారు. ప్రస్తుతం వీటిపై పరిశోధన కొనసాగుతోంది.

రంగులు వేయండి








పైన ఉన్న వింత మనిషి కింద ఉన్న పండు దగ్గరికి రావాలి. దారి చూపండి.


పూరించండి



పైన కొన్ని బాక్సులు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లిష్ పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎదురుగా కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ప్రయత్నించండి చూద్దాం!



పూరించండి – జవాబు
Vampire Bat



పైన ఉన్న రెండు బొమ్మల మధ్య 15 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

కింది పజిల్‌లో పక్కన ఉన్న బొమ్మల పేర్లు అడ్డం, నిలువులుగా ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

toy	b	o	a	t	p	p
boat	x	y	b	c	e	o
star	f	s	e	m	a	t
potty	s	t	a	o	c	t
peach	y	a	c	s	h	y
beach	p	r	h	y	o	t

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



బాబుకు రైతుల బాధలు పట్టవు

అనంత వెంకటరెడ్డి వర్ధంతిలో మాజీ ఎంపీ అనంత, ఎమ్మెల్యే విశ్వ

అనంతపురం:

సీఎం చంద్రబాబుకు రాష్ట్రంలోని రైతుల బాధలు పట్టడం లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ధ్వజమెత్తారు. మాజీ ఎంపీ అనంత వెంకటరెడ్డి వర్ధంతి సందర్భంగా శుక్రవారం స్థానిక సర్వజన ఆస్పత్రి ఎదుట ఉన్న అనంత వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ అనంత మాట్లాడుతూ, రాజకీయాల్లో నీతి, నిజాయతీకి అనంత వెంకటరెడ్డి ప్రతీకగా నిలిచారన్నారు. ముఠా కక్షలకు దూరంగా ఉంటూ శాంతి స్థాపనకు కృషి చేశారన్నారు. అనంతకు కృష్ణా జలాలు తీసుకువచ్చేందుకు పోరాటాలు చేశారనీ, ఫలితంగానే వైఎస్సార్ ముఖ్యమంత్రి కాగానే కృష్ణా జలాలను రాయలసీమకు తరలించడానికి ప్రత్యేక చొరవ చూపారన్నారు.

'అనంత వెంకటరెడ్డి' పేరు తొలిగింపు అన్యాయం

ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ, నదీ జలాలు, కరువు ప్రాంతాల అభివృద్ధికి అనంత వెంకటరెడ్డి చేసిన కృషికి గుర్తుగానే వైఎస్ ముఖ్యమంత్రి కాగానే హంద్రీ–నీవా పథకం చేపట్టి దానికి 'అనంత వెంకటరెడ్డి' పేరు పెట్టారని గుర్తు చేశారు. దురదృష్టవశాత్తూ టీడీపీ ప్రభుత్వం రాజకీయ కోణంలో అనంత వెంకటరెడ్డి పేరు తొలిగించిందన్నారు. వారి సంకుచిత మనస్తత్వానికి ఇదే నిదర్శనం అన్నారు. ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో తాగు, సాగునీటి కోసం అనంత వెంకటరెడ్డి అహర్నిశలు కృషి చేశారన్నారు. ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్తలు నదీం అహ్మద్, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, కాపు రామచంద్రారెడ్డి, వై.వెంకటరామిరెడ్డి, ఉషాశ్రీచరణ్, మాజీ ఎమ్మెల్సీ శివారెడ్డి, మాజీ మేయర్ రాగే పరుశురాం, రైతు, మైనార్టీ, బీసీ, ఎస్సీ, ట్రేడ్ విభాగాల జిల్లా అధ్యక్షులు బోయ నరేంద్రబాబు, గయాజ్‌బాషా, పామిడి వీరాంజనేయులు, పెన్నోబిలేసు, ఆదినారాయణ రెడ్డి, వైవీ శివారెడ్డి, మీసాల రంగన్న, రాష్ట్ర కార్యదర్శులు గౌస్‌బేగ్, ఎల్ఎం మోహన్‌రెడ్డి, తిప్పేస్వామి, నాయకులు తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి, అనంత చంద్రారెడ్డి, దొణస్వామి, పైలా నరసింహయ్య, నగర అధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి, మహిళా విభాగం నగర అధ్యక్షురాలు కృష్ణవేణి, చింతకుంట మధు, ఆలుమూరు శ్రీనివాసరెడ్డి, రంగంపేట గోపాల్‌రెడ్డి, నార్పల సత్యనారాయణ రెడ్డి, కార్పొరేటర్లు బాలాంజనేయులు, జానకి, గిరిజ, సుశీలమ్మ, మైనార్టీ నాయకులు రిజ్వాన్, దేవి, పార్వతి, కొండమ్మ, అన్సర్‌జాన్, శ్రీదేవి, శోభ, భారతి, మునీరా పాల్గొన్నారు.



సర్వజనాస్పత్రి ఎదుట ఉన్న అనంత వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు



పూలమాలలతో నిండిపోయిన అనంత వెంకటరెడ్డి విగ్రహం

అనంత వెంకటరెడ్డికి ఘన నివాళి

బుక్కరాయసముద్రం: అనంతపురం మాజీ పార్లమెంట్ సభ్యులు అనంత వెంకటరెడ్డి వర్ధంతి సందర్భంగా పలువురు ప్రముఖులు ఘన నివాళులర్పించారు. శుక్రవారం మండల పరిధిలోని రోటరీపురంలో ఉన్న అనంత వెంకటరామిరెడ్డి తోటలో అనంత వెంకటరెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని ఆయన కుమారులు వైఎస్సార్ సీపీ అనంతపురం పార్లమెంట్ అధ్యక్షుడు, మాజీ ఎంపీ అనంత వెంకటరామిరెడ్డి, సుబ్బారెడ్డి, అనంత చంద్రారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలంతా జిల్లా అభివృద్ధికి అనంత వెంకటరెడ్డి చేసిన సేవలను కొనియాడారు. అంతకుముందు అనంత వెంకటరెడ్డి ఘాట్ వద్ద ప్రముఖులు పుష్ప గుచ్ఛాలుంచి నివాళులర్పించారు.

అనంత భారీ విజయం

- **రాణించిన జయకృష్ణ, లోహిత్**

అనంతపురం సప్తగిరి సర్కిల్: న్యూజిలాండ్‌తో జరుగుతున్న టోర్నీలో అనంత జట్టు రెండవ మ్యాచ్‌లో భారీ విజయాన్ని నమోదు చేసింది. శుక్రవారం స్థానిక అనంత క్రీడా మైదానంలో హట్‌హాక్స్ న్యూజిలాండ్, అనంత జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ జట్టు 45.3 ఓవర్లలో 206 పరుగులకే కుప్పకూలింది. అనంత జట్టు బౌలర్లలో ఎంకే లోహిత్‌సాయి 3, షకీబ్ 2 వికెట్లు సాధించారు. న్యూజిలాండ్ జట్టులో ఆస్కార్ జాక్సన్ 51, ఫ్రేజర్ హార్డింగ్ 23 పరుగులు చేశారు. అనంతరం బరిలోకి దిగిన అనంత జట్టు తొలుత తడబడినా..ఆ తర్వాత కోలుకుంది. 36 ఓవర్లలోనే 6 వికెట్లు కోల్పోయి విజయం సాధించింది. జట్టులో జయకృష్ణ 73 పరుగులు సాధించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. దీంతో అతనికి న్యూజిలాండ్ జట్టు సభ్యులు టీ–షర్ట్‌ను బహూకరించారు. విగ్నేష్ 20, వీరారెడ్డి 21 పరుగులు సాధించారు. మ్యాచ్‌ను ఆర్డీటీ హాస్పిటాలిటీ డైరెక్టర్ విశాల ఫెర్రర్, స్పోర్ట్స్ డైరెక్టర్ నిర్మల్‌కుమార్ పర్యవేక్షించారు. న్యూజిలాండ్ జట్టు, అనంత జట్లకు శనివారం ఉదయం శిక్షకురాలు కృష్ణవేణి ఆధ్వర్యంలో యోగా తరగతులను నిర్వహిస్తున్నట్లు విశాల ఫెర్రర్ తెలిపారు.



మూడు వికెట్లు తీసిన లోహిత్‌సాయి

టీబీ డ్యాం నీటి మట్టం

	ప్రస్తుతం		గత ఏడాది
నీటిమట్టం	: 1612.56 అడుగులు	నీటిమట్టం	: 1587.82 అడుగులు
ఇన్‌ఫ్లో	: 0 క్యూసెక్కులు	ఇన్‌ఫ్లో	: -90 క్యూసెక్కులు
ఔట్‌ఫ్లో	: 6648 క్యూసెక్కులు	ఔట్‌ఫ్లో	: 0 క్యూసెక్కులు
నీటి నిల్వ	: 40.388 టీఎంసీలు	నీటి నిల్వ	: 8.310 టీఎంసీలు

ప్రజా సంకల్ప యాత్ర

జన ఉత్సాహం

మనవడ్ని చూసినాం.. చాలు



'మా లాంటి వాళ్ల కోసం మా మనవడు (వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి) ఎండల్లో నడిసొస్తాండా డంటే చూడాలని వచ్చినాం. ఆయన్ను చూసినాం. మా బాగోగులు అడిగినాడు. సొంత బిడ్డలా మాట్లాడినాడు. పెద్దాయన్ను (వైఎస్ రాజశేఖరరెడ్డి)ని దగ్గర నుంచి చూసినట్లుండాది. మా మనవడు అధికారంలోకి రాగానే ముసలోళ్లకంతా నెలకు రూ.2వేల పింఛన్ ఇస్తామన్నాడు. ఊరూరా ఇదే విషయం చెబుతాం. అందరూ దీవిస్తా ఉండాం. మా మనవడు కచ్చితంగా సీఎం అవుతాడు..' అంటూ కురబపల్లెకు చెందిన వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా పుంగనూరు నియోజకవర్గంలోని గాండ్లపల్లె నుంచి పాదయాత్రగా బయలుదేరిన జననేత అక్కడే ఉన్న వృద్ధుల్ని కలిశారు. ఆప్యాయంగా పలకరించి వారి బాగోగులు అడగడంతో వృద్ధులు ఉప్పొంగిపోయారు. – చిత్తూరు అర్బన్

మాఫీ లేదు..పెట్టుబడీ లేదు



సాక్షి, చిత్తూరు : ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం చిత్తూరు జిల్లా సదుం మండలం గాండ్లపల్లెలో వరి రైతు సుధాకర్‌తో జననేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడారు. రైతుతో కలిసి ధాన్యం తూర్పారబట్టారు. అనంతరం అన్నదాత కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏం అడిగారంటే..

జగన్: ఈ వరి ధాన్యం ఏ రకం?
రైతు: సోనామసూరి సార్
జగన్: ఎకరాకు ఎంత ఖర్చవుతుంది?
రైతు: రూ.30 వేల వరకు అవుతుందన్నా..
జగన్: ఎంత దిగుబడి వస్తుంది?
రైతు: 25 బస్తాల వరకు..
జగన్: ఖర్చులు పోను ఎంత మిగులుతుంది?
రైతు: ఏం మిగలట్లేదు సార్. 75 కేజీల బస్తా రూ.1000. ఇంకా రూ.5 వేలు చేతి నుంచే పడుతోంది. పాడి ఉండబట్టి ఇల్లు గడుస్తోంది.
జగన్: బ్యాంకులో ఎంత రుణం ఉంది? అప్పు మాఫీ అయ్యిందా?
రైతు : రూ.1లక్ష దాకా అప్పు ఉంది. ఒక్క రూపాయీ మాఫీ కాలేదు సార్. చంద్రబాబు నాయుడు మోసం చేసినాడు. బ్యాంకు నుంచి రెండు రోజులకొక సారి వడ్డీ అయినా కట్టాలని ఫోన్ వస్తా ఉండాది. పెట్టుబడులు చూసుకుందుమా..? అప్పులు కట్టుకుందుమా?. ఆ మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ఉన్నపుడు రూ.50 వేల దాకా మాఫీ అయ్యింది
జగన్: పాలలో అయినా మిగులుతోందా?
రైతు: ఆడికాడికి సరిపోతా ఉండాది సార్..
జగన్: పాలు లీటర్‌కు రూ.4 రాయితీ ఇస్తామని హామీ ఇచ్చాం తెలిసిందా?
రైతు: తెలిసింది సార్. బాగుంది. పాలపై రాయితీ ఇస్తే చాలా మంచిది. రైతు భరోసా కింద రూ.12,500 ఇస్తారని కూడా తెలిసింది.


కదిలిన జగన్ సైన్యం


గాండ్లపల్లెలో రైతులు ప్రేమగా చుట్టిన తలపాగాతో జననేత జగన్‌మోహన్‌రెడ్డి


ఆనంద క్షణం..


అదిగదిగో అన్న..


చెల్లెమ్మ అభివాదం..


జగనన్న అభిమానం..


రాజన్న బిడ్డను చూడాలని..


జనకెరటం : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని సదుంలో జరిగిన బహిరంగ సభకు తరలివచ్చిన అశేష జనం

గుండె నిండా సంకల్పం..
లక్ష్య సాధనపై పట్టుదల..
ప్రజలతో మమేకమవ్వాలనే బలమైన కాంక్ష..
ఎంచుకున్న మార్గంపై విశ్వాసం..
వెంట అనుసరిస్తున్న వేలాది జనం..

.. ఇవీ వైఎస్సార్‌సీపీ అధినేత..విపక్ష నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నవ్యోత్సాహంతో పాదయాత్రలో ముందుకు నడిపిస్తున్న అంశాలు.. మొండైన ఆత్మవిశ్వాసంతో అలుపెరుగుని ఆయన అడుగులు రాష్ట్ర చరిత్రను ప్రభావితం చేస్తున్నాయి. ఉదయం తొలి అడుగు పడింది మొదలు చీకటి పడ్డాక బస చేరేవరకూ జనం మధ్యే ప్రస్తానం.. రాజన్న వారసత్వంగా పుణికిపుచ్చుకున్న చెరగని చిరునవ్వు.. సామాన్యుడ్ని అక్కున చేర్చుకునే ప్రేమానురాగం ఈ సంకల్ప సూరీడి విశిష్టతలు. ఇవి చూసే చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ పల్లె ప్రజలు తమ నాయకుడొచ్చాడని సంబరపడుతున్నారు.. ప్రేమతో అభిమానాలు కురిపిస్తున్నారు.

Praja Sankalpa Yaatra

రైతు బిడ్డగా..


తలపాగా ఇలా చుట్టాలి..


అధైర్యపడొద్దు అండగా ఉంటా..


నవరత్నాలు తెస్తా : అక్కాచెల్లెమ్మలకు భరోసా ఇస్తున్న జననేత


నేనున్నానని : దివ్యాంగుడికి ధైర్యంచెబుతూ..

అభిమానం తోడుగా..


తాత కష్టం వింటున్న మనుమడు

అనురాగ హారతి


గాండ్లపల్లెలో హారతి పడుతున్న అక్కాచెల్లెమ్మలు

ఆత్మీయ సెల్ఫీ


జగనన్నతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

చిరు కానుక


యాదవ సంఘం నాయకుల కానుక

విన్నపాలు


కందూరు క్రాస్ వద్ద అక్కాచెల్లెమ్మల వినతి

మనువడి ఆప్యాయత


గాండ్లపల్లెలో తాతయ్యను పలకరిస్తూ..

దివ్యమైన భరోసా


సదుంలో దివ్యాంగుడితో మాట్లాడుతూ..